1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం వరంగల్ మండలంలోని మట్టెవాడ, క్రిస్టియన్‌కాలనీ, ఏనుమాముల, గ్రెయిన్ మార్కెట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నతపాఠశాలలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించి అమ్మఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం లో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎంపికైన 459 అమ్మ ఆదర్శ పాఠ శాలల్లో ఇప్పటికే అభివృద్ధి పనులు కొన్ని పాఠశాలల్లో పూర్తికాగా మరొకొన్ని పాఠశాలల్లో పెయింటింగ్ డ్యూయల్ డెస్కులు, త్వరిత గతిన గ్రీన్ చాక్ బోర్డులు, ఏర్పాటు జరిగేలా ప్రత్యేక అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. అంతకుముందు వరంగల్ శివనగర్‌లోని తెలుగుతల్లి మహిళ సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కుట్టుతున్న దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా టీఎల్‌ఎఫ్‌లు నిర్వహిస్తున్న రికార్డు లను, సైజులవారిగా దుస్తుల ఆర్డర్ తీసుకున్న, ఏకరూప దుస్తులను తయారుచేసి అందించిన వివరాలను పరిశీలించారు. ఇప్పటికే మహిళ సంఘాల ద్వారా 70 శాతం ఏకరూప దుస్తులను కుట్టించి హెచ్ఎంలకు అందిం చడం జరిగిందని, జూన్ 10లోపు దుస్తులు విద్యార్థులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు లక్ష 89 వేల 390 పాఠ్య పుస్తకాలు, 2 లక్షల 19 వేల 880 నోటుబుక్‌లు ప్రభుత్వం నుండి అందాయని, వాటిని ప్రభుత్వ పాఠ శాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు అంద జేయాలని డీఈవోను ఆదేశించారు.

గంజాయి నియంత్రణకు పకడ్బంధీ చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



నవతెలంగాణ-సుబేదారి

గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో గంజాయి, ఇతర మత్తుమందు పదార్థాల నియంత్రణపై పోలీస్, నార్కోటిక్స్, విద్య, తదితర శాఖల అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు మందు పదార్థాల నియంత్రణకు తీసుకున్న చర్యలు, రానున్న రోజుల్లో ఎలాంటి కార్యాచరణ చేపట్టనున్నారనే వివరాలను పోలీస్, నార్కోటిక్స్ తదితర శాఖల అధికారులు వివరించారు. ఆయా శాఖలు చేపట్టే చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాల భారీన పడకుండా పటిష్టమైన నియంత్రణ చర్యలు తీసు కోవాలన్నారు. మత్తు పదార్థాల భారీన ఎవరు పడద్దని సూచించారు. టోబాకో, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు బానిసయిన వారికి వైద్య సేవల కోసం 14416 టెలీ మానస్ నెంబర్ ను సంప్రదించవచ్చునని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో 20 బెడ్లతో రిహాబిలిటేషన్ సెంటర్ అందుబాటులో ఉందని. ఈ రిహాబిలిటేషన్ సెంటర్ ద్వారా బాధితులకు 30 రోజులపాటు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాల నియంత్రణకు పోలీస్ శాఖకు చెందిన 7013036629 అనే నెంబర్ కు సమాచారం అందించాలని ప్రజలకుసూచించారు.

అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో కళాశాలలో నిర్వహించే యాంటీ డ్రగ్స్ కమిటీల సమావేశాలకు పోలీసులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ బారీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అక్రమ ఇసుక దందా'పై కదిలిన అధికారులు

- 'నవతెలంగాణ'కథనానికి స్పందన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం శివారు దూపతండా ఆకేరువాగు స మీపంలో నిల్వచేసిన ఇసుక చెక్ డ్యాం, బ్రిడ్జి నిర్మాణం కోసమేనని తహశీల్దార్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం ఇసుక నిల్వ ప్రదేశాన్ని పరిశీలించి డంపింగ్ చేసిన వ్యక్తులను విచారించి నట్లు, సంబంధిత నిర్మాణం కోసం ఆర్డర్ పేపర్లు ఉన్నాయని ఆయన చెప్పారు. వాస్తవంగా ఇక్కడ ఇసుకతో పాటు కంకర, షెడ్డు నిర్మాణం చేసుకున్నారని త్వరలో పనిని ప్రారంభించేందుకు సిద్ధం చేసినట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆర్ఐభారతి, ఏఎస్ఐ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా : తండావాసులు

గత కొద్ది రోజులుగా ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా డంపింగ్ చేసి ఇక్కడి నుంచి తరలిస్తున్నారని తండావాసులు ఆరోపిస్తు న్నారు. కాంట్రాక్టర్ చెక్ డాం నిర్మాణం పేరుతో ఇసుకను అక్రమంగా బయటికి అమ్ముకుంటున్నాడని, వాగుపై చెక్‌డ్యాం నిర్మాణం ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. నిర్మాణం స్టార్ట్ కానప్పుడు ఇసుకను ఎందుకు డంపింగ్ నిర్వహించాడని తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తలసీమియ వ్యాధిగ్రస్తులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహ నగర పాలక సంస్థ పరిధి 23 వ డివిజన్ గోపాలస్వామిగుడి తోట మైదానవాకర అసోసియేషన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధి గ్రస్తులైన పిల్లలకు సహాయార్థంగా రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 22వ డివిజన్ కార్పొ రేటర్ బసవరాజ్ కుమార్ స్వామి హాజరై మాట్లా డుతూ శక్తి కొలది ఇతరులకు సహాయం చేయడం అవలర్చు కోవాలన్నారు. 67 రక్తం యూనిట్లు సేకరించారని తెలిపారు. మహిళలు కూడా రక్త దానం చేయుటకు ముందుకు రావడం చాలాఆనందంగా ఉన్నదన్నారు.వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చిప్ప వెంకటేశ్వర్లు, ఎ లుగం సత్యనారాయణ, గోపాల్ స్వామి వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయప్రకాష్, సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పోరండ్ల సాంబయ్య, చల్ల కుమార స్వామి, ఏల్పుల అంజయ్య, పులి ప్రభాకర్, నూనె రాజేశంలు పాల్గొన్నారు.

వల్లెంకుంటలో నేత్రాలు దానం

- అభినందించిన పలువురు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన వేముల జగ్గారావు (82) అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యానికి గురై బుధవారం మృతి చెందాడు. అయితే మృతుడు తాను చనిపోయిన తరువాత తన నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులకు ముందస్తుగా సూచించినట్లుగా తెలిసింది. మృతుని కుమారుడు వేములనర్సింగరావు, కూతుర్లు శ్రీలత, శ్రీదేవి, హరిప్రియలు గోదావరిఖని పట్టణంలోని 8వ కాలనీ సదాశేయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రధానం చేసినట్లుగా తెలిపారు. ఫౌండేషన్‌కు దానం చేసిన నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న మృతుడు జగ్గారావు తోపాటు కుటుంబ సభ్యులను మండలంలోని పలువురు అభినందించారు. కాగా నేత్రదానం చేయడం గ్రామంలో ఇదే ప్రథమం కావడం విశేషం.



అనుమతి లేని పత్తి బీటీ-3 విత్తనాల అమ్మకాలపై నజర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుమతి లేని పత్తి బిటి 3 విత్తనాల అమ్మకాలపై పోలీసు, వ్యవసాయ శాఖలు నజర్ వేశాయి. తాజాగా కర్నాటక రాష్ట్రం నుండి బిటి-3 పత్తి విత్తనాలను ఆదిలాబాద్, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో విక్రయించడానికి తీసుకువస్తుండగానే పోలీసులు పట్టుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ పత్తిని రైతులు పెద్ద ఎత్తున సాగు చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో జిల్లాలోనూ అనుమతి లేని బిటి 3 పత్తి విత్తనాలను విక్రయించడానికి పలువురు వ్యాపారులు ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. గతంలోనూ జిల్లాలో నకిలీ, కల్తీ విత్తనాలను విక్రయించిన ఉదంతాలు లేకపోలేదు. బిటి 3 పత్తి విత్తనాలకు ప్రభుత్వం అనుమతినివ్వలేదు. అనుమతి లేని బిటి 3 పత్తి విత్తనాలను విక్రయించి సొమ్ము చేసుకోవడానికి పలువురు వ్యాపారులు రహస్యంగా ప్రయత్నించనున్నారు. ఇప్పటికే ఒకవైపు రెవెన్యూ, వ్యవసాయ, మరోవైపు పోలీసు శాఖలు విత్తనాల అమ్మకాలపై దృష్టి సారించాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున పత్తిని రైతులు సాగు చేస్తున్నారు. ప్రతియేటా వర్షాకాలానికి ముందే విత్తన వ్యాపారం ఊపందుకుంటుంది. ప్రస్తుతం జిల్లాలో రైతులు బిటి 2 పత్తి రకాలను పండిస్తున్నారు. తాజాగా బిటి 3 పత్తి విత్తనాలను సైతం పలు ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్నారు. వీటికి ప్రభుత్వం అనుమతినివ్వకపోయినా సాగు చేస్తుండడం గమనార్హం. తాజాగా కర్నాటక రాష్ట్రం నుండి ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో బిటి 3 పత్తి విత్తనాలను



విక్రయించడానికి తీసుకువస్తుండగా పోలీసులు పట్టుకోవడంలో జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖలు అప్రమత్తమయ్యాయి.

పత్తి సాగు అధికం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో అంతటా పత్తిని రైతులు అధికంగా పండిస్తున్నారు. హన్మకొండ జిల్లాలో ఇప్పటికే 2 లక్షల 50 వేల 410 బిటి 2 పత్తి ప్యాకెట్లను డీలర్లు తీసుకురాగా, ఇందులో 1 లక్షా 18 వేల 790 ప్యాకెట్లు అమ్ముడుపోయాయి. మరో లక్షా 31 వేల 630 ప్యాకెట్లు మాత్రమే మార్కెట్‌లో అందుబాటులో వున్నాయి. రోహిణి కార్తె ముగిసి రెండు, మూడు వర్షాలు పడగానే రైతులు విత్తడానికి విత్తనాలను సమకూర్చుకుంటున్నారు. ప్రస్తుతం రోహిణి కార్తె కొనసాగుతుంది. తీవ్రమైన ఎండలతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోహిణి కార్తెలనే ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగాయి. గత రెండేళ్లుగా బిటి 2 పత్తి విత్తనాల ధరలు పెరుగుతూ వచ్చాయి.

సమీక్షలతో అప్రమత్తం

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల కలెక్టర్లు ఇప్పటికే జిల్లాల్లో కల్తీ, నకిలీ, అనుమతి లేని విత్తనాల అమ్మకాలపై సమీక్షా సమావేశాలను నిర్వహించి రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖలను అప్రమత్తం చేశారు. వరంగల్ పోలీసు కమిషనరేట్‌స్థాయిలో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైతం అనుమతి లేని విత్తనాల అమ్మకాలపై నిఘా పెంచాలని పోలీసు అధికారులకు సూచించారు. నకిలీ, కల్తీ, అనుమతి లేని విత్తనాలను విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి యేటా రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖల అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలను చేపడుతుంటారు. ఈ ఏడాది సైతం ఇదే తరహాలో మూడు శాఖల అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టి నకిలీలు, కల్తీలు, అనుమతి లేని విత్తనాల విక్రయాలను అరికట్టాలని కోరుతున్నారు.

ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదు : సీపీ అంబర్ కిషోర్‌ఝా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పోలీసు శాఖ ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. బుధవారం పోలీసు కమిషనరేట్‌లో అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై సూచనలు చేశారు. జూన్ 4న ఏనుమాముల మార్కెట్‌లో నిర్వహించే పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తుపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. జూన్ 9న నిర్వహించే గ్రూప్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందునా రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా స్థానిక పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాల న్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ నీతి, నిజాయితీగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు మనపైనమ్మకం కలిగించేలా మసులుకోవాలన్నారు. శాంతిభద్రతలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులైనా ప్రజలు పోలీసు స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. నేరుగా పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలనుకునేవారు 8712685070 వాట్సాప్ నెంబర్‌కు మీ ఫిర్యాదులు పంపాలన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కృషిచేసిన పోలీసు అధికారులకు సీపీ ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సమావేశంలో డిసిపిలు అబ్దుల్ బారి, రవీందర్, ఎఎస్పీ అంకిత్, అదనపు డిసిపిలు రవి, సం జీవ్, సురేష్‌కుమార్, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

నగదు బదిలీపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

నగదు బదిలీపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమలకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం ఎంజీఎం సమీపంలోని డాక్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌హాల్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ అధ్య క్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెలు మేకల పెంపకంపై ఆధారపడి 80లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని వీరికి గత ప్రభుత్వం గొర్ల పంపిణీ పథకం ప్రవేశపెట్టి సగం మాత్రమే పంపిణీ చేసి మిగతా సగం గొర్లను పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను మోసం చేసిందన్నారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సదస్సులో తాము అధికారంలోకి వస్తే 100రోజుల్లో నగదు బదిలీ చేస్తామని గొల్ల కురుమలకు ఇచ్చిన హామీ మేరకు నగదు బదిలీ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80వేల మంది గొల్ల కురుమలు అప్పులు చేసి వాటా దనం రూ.43,750 చెల్లించి రెండు, మూడు సంవత్సరాలు గడుస్తుందని, వారికి గొర్ల పంపిణీకి బదులు నగదు బదిలీ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని జీవాలకు నట్టలమందు, వ్యాక్సిన్ లు అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులను భర్తీ చేయాలని, గ్రామాలలో గొర్రెలను, మేకలను వ్యాధుల బారి నుండి కాపాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య, అనిశెట్టి శంకరయ్య, తుపాకుల లింగయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు బొల్లం అశోక్, సాదం రమేష్, మద్దెపురం రాజు, పరికి మధుకర్, కాల్వ సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తన విక్రేతలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

కల్తీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలగంటి రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి ఆర్డీవో కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ వ్యాపారులు కల్తీ విత్తనాలను విక్రయించి రైతులను మోసగిస్తున్నారన్నారు. వ్యవసాయాధికారులు కల్తీ విత్తనాల విక్రయాలను అరికట్ట డంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలని 75శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు కొండి కోటేశ్వరావు, గంగుల దయాకర్, ఏ ఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి గట్టికృష్ణ, జక్కుల తిరుపతి, బోగి సారంగపాణి, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూలక్క, సంధ్య, పీవైఎల్ జిల్లా నాయకు లు గండ్రతి హరిబాబు, మల్లయ్య, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి , సాంబయ్య త దితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా దంపతుల పెళ్లిరోజు వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

మంత్రి కొండా సురేఖ-మాజీ ఎమ్మెల్సీ కొండామురళీధర్‌రావు దంప తుల వివాహ వార్షికోత్సవ వేడుకలను బుధవారం వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో కొండా దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఓసిటీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద, వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ రాష్ట్ర కార్య దర్శి జక్కోజు బీమాచారి, మాజీ కౌన్సిలర్ అంబి సాంబరాజు కాంగ్రెస్ నాయ కులు కూచన రవీందర్, జంగం ప్రభాకర్, బట్టు శేషు, అన్నం శ్రీనివాస్, పాలకుర్తి హరిప్రసాద్, కిషోర్, అనిల్, భరత్, వెంకన్న, మల్లేశం పాల్గొన్నారు.

వరంగల్ స్టేషన్ రోడ్డులో చిరు వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో కొండా దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు గజ్జెల లింగమూర్తి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ తూర్పు నియోజక వర్గ అభివద్ధికి ఎంతో కషి చేస్తున్న కొండా దంపతులు మరెన్నో వివాహ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం సుధాకర్ కాంగ్రెస్ నాయకులు బాషిపాక సదానందం, కరాటే ప్రభాకర్, చందర్, ఉపేందర్, ఈరమ్మ బేగం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు దంపతు ల వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గలోని మదర్ తెరిసా అనాధ ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొట్ల నితిన్, రాజశేఖర్, సంతోషిని, రాజేష్, బోట్ల ప్రసాద్, శ్రీనివాస్, అంకం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

- యధేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న ప్రణాళిక విభాగం
- ఐదేళ్లయినా డిమార్కింగ్ చేయని అధికారులు
- మున్సిపల్ స్థల పరిరక్షణలో కొరవడిన సమన్వయం



నవతెలంగాణ-వరంగల్

నగరం నడిబొడ్డున ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది భూ ఆక్రమణదారులు ఆక్రమించుకొని యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతుంటే, మున్సి పల్ స్థలం ను కాపాడాలని స్థానిక ప్రజలు ఏడేళ్ల నుండి ఫిర్యా దులు చేస్తున్నప్పటికీ కనీసం అటువైపు కన్నెత్తి చూడకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి, వరంగల్ మహా నగర పాలకసంస్థ కాశిబుగ్గ సర్కిల్‌కు అతి సమీపంలో ఉన్న లక్ష్మీపురం సర్వే నెంబర్ 96/ఏలో చాలా ఏండ్ల నుండి రెవెన్యూ రికార్డులో మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న భూమిపై ఇటీవల కొంతమంది భూకబ్జాదారులు కన్నేసి కబ్జా చేసి ఏకంగా భవనం నిర్మాణాల పనులు సాగుతున్నప్పటికీ బల్దియా అధికారులకు ఫిర్యా దు చేసినప్పటికీ పట్టించుకోకుండా సంబంధిత అధికారులు చోద్యంగా చూస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. 2017 నుంచి ఇప్పటి వరకు అనేక వినతులను అందచేసినప్పటికీ మున్సిపల్ అధికారులు కాలయాపన చేస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారనే చర్చ జోరుగా సాగుతుంది. 13/07 /2018న అప్పటి కమిషనర్ ఇయరింగ్ నోటీస్ ఫైల్‌నంబర్ హెఓ/ సీపీ/ (19480/ 2018పెట్టి అప్పటి కమిషనర్ సమక్షంలో హియరింగ్ జరిగిందని డిమార్కింగ్ చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కమిషనర్ ఆదేశించినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అదేవిధంగా ఎల్ఆర్ ఆర్ఒసి నెం.02/జీ1/ఏసీపీ/టీపీఎస్/2020 నోటీసను అప్పటి తహశీల్దార్‌కు డిమార్కింగ్ చేయాలని నోటీస్‌పెట్టి మున్సిపల్ అధికా రులు చేతులు దులుపుకున్నారనే అనుకుంటున్నారు. మున్సిపల్ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని సంబంధిత అధికారులకు కమిషనర్ సూ చించినప్పటికి నాలుగేండ్లు అయిన ప్రభుత్వ స్థలాన్ని డీమార్కేషన్ చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇది ఇలా ఉంటే కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేస్తుంటేఅధికారులు చర్యలు చేపట్టక పోవడానికి కారణం ఏమిటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ బల్దియా కమిషనర్ పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులను సమన్వయం చేసి ప్రభుత్వ స్థలాన్ని డిమార్క్ చేపిస్తారో ? లేదో వేచి చూడాల్సిందే..!

ప్రభుత్వ భూమిని కాపాడాలి : వక్కల కుమార్, వరంగల్




లక్ష్మీపురం శివారు 96 సర్వే నంబర్‌లో మున్సిపల్ స్థలంను కొంతమంది ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణా లు చేస్తుంటే అప్పటి కమిషనర్ కు ఫిర్యాదు చేస్తే డి మార్కింగ్ చేసి భూమిని స్వాధీనం చేసుకోవా లని అధికారులకు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాన్ని డిమార్క్ చేయలేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. భూ అక్రమణదారులు యధేచ్ఛగా భవన నిర్మాణాలు చేసుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి డి మార్కింగ్ చేసి ప్రభుత్వ స్థలాన్ని పాడాలి.

జనశ్రీ జనార్ధన్‌కు ఎన్టీఆర్ సాహిత్య పురస్కారం

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

హన్మకొండకు చెందిన జనశ్రీ జనార్ధన్ ఎన్టీఆర్ సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ కొడుకు మోహనక్రిష్ణ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జనశ్రీ జనార్ధన్ పలువురు అభినందనలు తెలియజేశారు.





పిల్లలకు సరియైన సమయంలో పోషకాహారం అందించాలి

- మహిళ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ



నవతెలంగాణ-సుబేదారి

పిల్లలుకు సరియైన సమయంలో పోషకాహారం అందించాలని మహిళ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. బుధవారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ సందర్శన సందర్భంగా హనుమకొండ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ మొబైల్ కుటుంబ సర్వే గురించి, పిల్ల ల పెరుగుదల పర్యవేక్షణ, తీవ్రలోపపోషణ, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. డేటా ప్రకారం అతి తీవ్రలోప పోషణ, తక్కువ పోషణ ఎన్‌ఎఫ్ హెచ్‌ఎస్ 5 ప్రకారం ప్రస్తుతం లోప పోషణ పిల్లలు సంఖ్య తగ్గిందా అని, అర్బన్‌ఏరియా కారణంగా లోపపోషణ పిల్లల తక్కువగా ఉండవచ్చని అన్నారు. మొబైల్ లో కుటుంబ సభ్యుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల బరువులు తీసేటప్పుడు ఎత్తు చూసేటప్పుడు ఖచ్చితంగా బరువు, ఎత్తు తీయమని తెలిపారు.

లబ్ధిదారులు అందరూ తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో బరువు ఎత్తుతప్పకుండా ప్రతీ నెలా తీయడానికి తీసుకుని రావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆయా, అంగన్‌వాడీ టీచర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి బి.ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ, సూపర్వైజర్స్ టి.కవిత, డి.రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ సరస్వతి, సునీత ఆయా స్వప్న, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి పాల్గొన్నారు.

హరితహారం మొక్కలను సంరక్షించాలి



నవతెలంగాణ-దామెర

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో గుమ్మడి కల్పన అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని అమ్మఆదర్శ పాఠశాలలో జరుగుతున్న కమ్యూనిటీ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కలను హరితహారంలో నాటిన మొక్కలను నీటిని పట్టి వాటిని సంరక్షించాలన్నారు. ఉపాధిహామీ పనుల ప్రదేశంలో మంచినీటి ఎద్దడి లేకుండా ప్రథమ చికిత్సబాక్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు కొలతల ప్రకారమే వేతనాలు చెల్లించాలన్నారు. 2024 హరితహారంలో మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, ఏపీవో శారద, గ్రామ కార్యదర్శి లు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సూరంపేటలో హనుమాన్ శోభాయాత్ర

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూరంపేట గ్రామంలో హనుమాన్ భక్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు గూడా వాసుదేవ మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను ప్రతిష్ఠించి గ్రామంలోని పురవీధుల గుండా హనుమాన్ భక్తులు భజనలతో, డిజెసౌండ్స్ నడుమ ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు అడుప ప్రభాకర్, హనుమాన్ భక్తులు రాజు, రామ్ రెడ్డి, రఘు, శివ, కిట్టు, లక్ష్మణ్, సాయిరెడ్డి, రమేష్, వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

ప్రగతి సింగారంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బుధవారం ప్రజ్వల్ ఎఫ్‌పిసిఎల్, లయన్స్ క్లబ్ పరకాల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆప్తాల్మిక్ డాక్టర్ జి. వెంకటనారాయణ 86 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు మందగించిన 30 మందికి సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి పుష్పగిరి కంటి ఆసుపత్రిలో జూన్ మొదటి వారంలో ఉచిత శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ వెంకన్న, ప్రజ్వల్ కంపెనీ ప్రతినిధులు ఎస్కే.గౌస్, ఫీల్డ్ ఫెసిలిటర్స్ వంశీ, భానుమతి, తిరుపతి, రవి చందర్, రాంబాబు, కల్పన, భారతి, ధనలక్ష్మి, రైతులు లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కోతుల నడుమ క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని కోతుల నడుమ గ్రామ శివారులోని కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై, వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమా దం హనుమకొండ నుండి వేములవాడకు వెళుతున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి, కారును ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. గోపాల్‌పూర్ గ్రామస్తులుగా స్థానికులు తెలియజేశారు. కారు మొత్తం ధ్వంసం కావడంతో పూర్తిగా నష్టం జరిగిందని స్థానికులు , వాహనదారులు తెలిపారు. బస్సు అతివేగం వల్ల ఆగి ఉన్న కారును ఢీకొనడం వలన ప్రమాదం జరిగిందని స్థానికులు తెలియజేశారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ : వొడితెల



నవతెలంగాణ-ఎల్కతుర్తి

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని దామెర గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త జయపాల్‌రెడ్డి ప్రమాదవశాత్తూ మరణించగా, బీఆర్‌ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల విలువైన చెక్కును నామినీ గా ఉన్న ఆయన భార్య లక్ష్మి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఆయన వెంట హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తం గడ నగేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, ఎంపీటీసీలో ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, గొల్లె మహేందర్, తంగెడ మహేందర్, మునిగడప శేషగిరి తదితరులు ఉన్నారు.

సీపీ నుండి ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ



నవతెలంగాణ-శాయంపేట

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం తన ఛాంబర్‌లో శాయంపేట ఎస్సై ప్రమోద్‌కుమార్‌కు ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఇటీవల జరిగిన లోక్సభ పార్లమెంట్ ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. సిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ ప్రమోద్ కుమార్‌ను శాయంపేట సర్కిల్ సీఐ రంజిత్‌రావు, పోలీసు సిబ్బంది అభినందించారు.

ఆటో బోల్తాపడి మహిళా మృతి



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండ వద్ద ఆటో బోల్తా పడి మహిళా మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ రంగారెడ్డి జిల్లాకు చెందిన కల్లూరు రాణి, జనరాశి పల్లి లక్ష్మీగూళ్ళ చిన్నమ్మ, ఉరడి అనంతమ్మ, అను నలుగురు కలిసి మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరను దర్శించుకోవడానికి శంషాబాద్‌కు చెందిన సాధుల ప్రభు ఆటోను కిరాయికి తీసుకొని బయలుదేరారు .వారు బుధవారం ఉదయం 5 గంటల సమయంలో ఊరుకొండ వద్ద గల ఈఆర్ఆర్ పెట్రోల్ పంపు వద్ద ఆటోఅతివేగంతో అజాగ్రత్తతో అదుపుతప్పడంతో బోల్తా పడినది ఇందులో ప్రయాణిస్తున్న జనరాశిపల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందగా మిగతావారు తీవ్రంగా గాయపడడంతో వారిని ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

ఈ విషయమై మతురా లు కూతురు కల్లూరి రాణి ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వవిద్యాలయం ఒక దేవాలయం

- ప్రజాస్వామ్యబద్ధంగా సమస్యలు పరిష్కరించుకోవాలి
- ఆత్మగౌరవంతో కూడిన విద్యా ప్రమాణాలు అందించాలి
- కేయూ ఇంచార్జ్ వైస్‌ఛాన్స్‌లర్ వాకాటి కరుణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విశ్వవిద్యాలయం దేవాలయం లాంటిదని ప్రజాస్వామ్యబద్ధంగా సమస్యలు పరిష్కరించుకొని ఆత్మగౌరవంతో కూడిన విద్యా ప్రమాణాలను విద్యార్థులకు అందించాలని కేయూ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ వాకాటి కరుణ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో రిజిస్టార్ మల్లారెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో వేరు వేరుగా సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఎంతో పేరు ప్రఖ్యాతులున్న కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్నిటి, డేకోరం, రెస్పెక్ట్ కాపాడాలన్నారు. విశ్వవిద్యాలయ విలువలు దిగజార్చకుండా ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. సమిష్టి భాగస్వామ్యంతో యూనివర్సిటీలో ఉన్న సమస్యలను, అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తీ చేద్దామని చెప్పారు. మారుతున్న కాలానికనుగుణంగా సాంకేతికతను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన పరిశోధనలతో సమాజ వికాసానికి దోహపడేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం యూనివర్సిటీ బాధ్యులపై ఉందన్నారు. అందుకు కావాల్సిన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించే విధంగా పరిశోధనలతో విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు.

యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం పాలన విభాగంతో కలిసి నిర్మాణాత్మక ఎజెండాతో ముందుకు పోవాలన్నారు. జిల్లా అధికారుల సహాయంతో పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ గోడ, పారిశుద్ధ పనులు, స్కాలర్ షిప్ పూర్తీ చేద్దామన్నారు. రెవెన్యూ, కార్పొరేషన్, కుడా అధికారుల సమన్వయంతో యూనివర్సిటీ భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ పూర్తిఅయిన తరువాత కాంపౌండ్ వాల్ ప్రక్రియ పనులు పూర్తి చేద్దామన్నారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తమతమ సమస్యలు వివరించగా వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు అడిగినటువంటి కనీస మౌలిక వసతులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూ ఇంచార్జి వీసీకి ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి సంఘం వినతిపత్రం



ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు స్టాలిన్, రాజిరెడ్డి , ప్రదీప్, సాయి, కోబ్లర్ నవీన్, పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి మంద శ్రీకాంత్, బిఎస్‌ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి కల్లేపల్లి ప్రశాంత్, ఎస్‌ఎస్‌యు జి ల్లా అ ధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్‌లు అన్నారు బుధవారం కాకతీయ యూ ని వర్సిటీ ఇంచార్జ్ విసి వాకటి కరుణ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన పీహెచ్‌డీ కోర్స్ ఫీజులను వెంటనేతగ్గించాలని రూసా నిధులు పరిశోధన కోసం కేటాయించాలని యూనివర్సిటీలోని అన్ని విభాగాల తరగతి గదులను డిజిటలైజేషన్ చేయాలని యూనివర్సిటీ భూమిని ఖబ్జా చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలిలని ఇంజినీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు కాలేజ్ నుండి హాస్టల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలిలని అలాగే యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు అలాగే యూనివర్సిటీ లైబ్రరీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కాకతీయ యూనివర్శిటీలో టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఆకుట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని ఆకుట్ జనరల్ సెక్రటరి డాక్టర్ మామిడాల ఇస్తారి కేయూ ఇంచార్జి వీసీ వాకాటి కరుణను కోరారు. కేయూ వీసీ వాకాటి కరుణతో బుధవారం సెనేట్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆకుట్ జనరల్ సెక్రటరి డాక్టర్ మామిడాల ఇస్తారి కేయూ టీచర్ల సమస్యలను వీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్ళ కాలంలో మాజీ వీసీ డిపార్ట్‌మెంట్ కమిటీలను నిర్వీర్యం చేసి టీచర్లను అక్రమంగా బదిలీలు చేస్తూ, అక్రమంగా నియామకాలు జరుపుతూ యూనివర్సిటీని పూర్తిగా భ్రష్టుపట్టించారని తెలిపారు. టీచర్లకు రావాల్సిన మూడవ, నాల్గవ పదోన్నతుల ఏరియర్స్ ఇప్పటి వరకు ఇవ్వలేదని, అదేవిధంగా పదోన్నతుల కొరకు దరఖాస్తు చేసుకున్న కొందరు టీచర్ల అప్లికేషన్లను ఇప్పటి వరకు స్క్రూటినీ చేయలేదని వాటిని వెంటనే పూర్తి చేసి వారికి ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల నుండి క్యాంపస్‌కు టీచర్ల బదిలీ విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని, కొందరిని మాత్రమే బదిలీలు చేసి పాలన పదవులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. వెంటనే ఇంజనీరింగ్ అధ్యాపకులకు కావాల్సిన బదిలీల విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. కొన్ని విభాగాల్లో యూనివర్సిటీ యాక్ట్ ప్రకారం రావాల్సిన హెడ్ పోజిషన్ ను కూడా తనకు ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారని, కోర్టు నుండి ఆర్డర్స్ తీసుకువచ్చినా కూడా వాటిని అమలు పరచక మాజీ వీసీ శాడిజం చూయించారని అన్నారు. వెంటనే సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ టీచర్లకు రావలసిన హెడ్‌షిప్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని విభాగాల్లో బీవోఎస్ చైర్మన్‌లను కూడా అక్రమంగా నియమించారని, సోషియాలజీలో వెంటనే హెడ్, బీవోఎస్ చైర్మన్‌లుగా అర్హత వున్న సీనియర్ టీచర్లకు ఇవ్వాలని కోరారు. ఇంగ్లీష్, తెలుగు విభాగాల్లో కూడా బీవోఎస్ చైర్మన్ అక్రమంగా నియామకం జరిగిందని వెంటనే వాటిని రెక్టిఫై చేయాలన్నారు. అనంతరం వీసీ ఛాంబర్‌లో ఆకుట్ అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బ్రహ్మేశ్వరీ, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కిషోర్ కుమార్, ఈసీ సభ్యులు డాక్టర్ రమేష్‌లతో కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ప్రభుత్వం పెంచాలి



నవతెలంగాణ-సుబేదారి

జూన్ 11 లోపు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచాలని మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి ఎస్సీ ఎస్టీల జనాభా 80 శాతం ఉన్నదని వారి ఓట్ల తో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి రిజర్వేషన్‌లు హామీలకు అనుగుణంగా పెంచలేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు వ్యతిరేకంగా ఎస్సీ ఎస్టీ బీసీలను ఏకం చేస్తామని, బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. ఎస్సీ ఎస్టీలను నమ్మించడానికి దళితుడైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ను చేవెళ్లకి తీసుకొచ్చి ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు పెంచుదాం అని చెప్పి ఈ వర్గాలు నమ్మాలంటే ఆ వర్గాల ప్రతినిధి తో చెప్పించి రేవంత్ రెడ్డి ఓట్లు వేయించుకున్నారు. ఎస్సీల రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతం పెంచుతామని, ఎస్టీ రిజర్వేషన్లను 10 నుంచి 12 శాతం పెంచుతామన్నారు. కులగనన చేసి ఆరు నెలలోపే బిసి రిజర్వేషన్లు పెంచుతామని, బీసీ డిక్లరేషన్ కూడా చేసింది.ఓట్ల కోసం చేసినంత ప్రయత్నం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేయలేదని అన్నారు. జూన్ 11లోపు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ పెంపు నిర్ణయం తీసుకోకపోతే ఎస్సీ ఎస్టీ బీసీల సంఘటితశక్తి చూపుతం అని అన్నారు. జూన్ లో అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని రిజర్వేషన్లు పెంచితే దానికి అనుగుణంగా రిజర్వేషన్లు ఎంత పెరిగితే బడ్జెట్ అంతా పెరుగుతాయిని అన్నారు. జూన్ 11 లోపు నిర్ణయం రాకపోతే భవిష్యత్తు యుద్ధానికి సిద్ధమవుతారని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ , ఎమ్మెస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్నకాపు, మంద కుమార్ మాదిగ , ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, ఎమ్మెస్పీ పరకాల ఇంఛార్జి మంద రాజు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారాపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ళ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యా పకులు సమస్యలు పరిష్కరించాలని ఈరోజు కాకతీయ యూనివర్సిటీలోని సేనేటాల్లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సర్ వాకాటి కరుణ కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నుంచి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా అధ్యాపకులకు ప్రత్యేక ఐదు లీవ్స్ ఇవ్వాలని, పిహెచ్డి గైడ్ షిప్ ఇవ్వాలని, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్మెంట్లో పనిచేస్తున్న కన్సలైడ్ పేగా పనిచేస్తున్న వారిని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్చాలని మరియు రిటైర్మెంట్ బెనిఫిట్/ రిస్క్ బెనిఫిట్ 20 లక్షల రూపాయలు ఇవ్వాలని, సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీస్‌ను రెక్టిఫికేషన్ చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ కవిత, డాక్టర్ రాధిక, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్ డాక్టర్ టి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

కేయు ఇంచార్జీ విసికి వినతి

కాకతీయ విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగ సంఘాలు పలు సమస్యలను ఇంచార్జ్ విసి వాకటి కరుణ కు సమర్పించడ మైనది బుధవారం పరిపాలన భవనం సెనేట్ హాల్‌లో ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఉద్యోగులతో ముఖాముఖి చర్చలో పలు సమస్యల పై స్పందిచి పదోన్నతులు వెంటనే ఈవాలని రిజిస్ట్రార్కు సూచించడమైనది 2013 నియామకం అయిన ఉద్యోగుల పిఆర్సి చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీఇవ్వడం జరిగింది పలు సమస్యల్ పై ఉద్యోగ సంఘాలు నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వల్లల తిరుపతి, ప్రభాకర్, అబ్దుల్ షుకుర్, కోర్నేల్, అంఖష్ వేణు రామనాధం, మల్లికంభా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం లేని విద్యుత్ సరఫరానే లక్ష్యం

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

వినియోగదారులకు అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ పంపిణీయే లక్ష్యమని టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో 569 ఫీడర్‌లలో (ఆర్‌టీడీఏఎస్, ఎస్సీఏడీఏ) మానవ ప్రమేయం లేకుండా రియల్ టైం డాటా అక్విజిషన్, సూపర్‌వైసరీ కంట్రోల్ అండ్ డాటా అక్విజిషన్ డాటా ప్రకారం గత ఏడాది జనవరి నుంచి మే వరకు 11కేవీ ట్రిప్పింగ్స్ 57,771 ఉండగా ఈ ఏడాది 40,724 నమోదు అయ్యిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే 17,047 తగ్గాయని సీఎండీ తెలిపారు. ప్రస్తుతం 29.51 శాతానికి తగ్గిందన్నారు. అలాగే గత ఏడాది జనవరి నుంచి మే వరకు 10,558 గంటలు అంతరాయాలు ఉండగా ఈఏడాది 7262 గంటలు నమోదైందన్నారు. ప్రస్తుతం గత ఏడాదితో పోల్చితే 3296 గంటల అంతరా యాల సమాయాన్ని తగ్గించగలిగామని తెలిపారు. ప్రస్తుతం గత సంవత్సరంతో పోల్చితే విద్యుత్ అంతరాయం లేని సమయం 31.22 శాతం తగ్గిందన్నారు. ఇదంతా ముందస్తుగా చేపట్టిన ప్రీ మాన్సూన్ ఇన్‌స్పెక్షన్, లైన్‌ల నిర్వహణ, జంపర్లను, వంగిన పోల్‌లను సరిచేస్తూ దాదాపు 200 ఫీడర్లపై కెపాసిటర్ బ్యాంకులను పెట్టడం, 530 ఫీడర్లలో పవర్ ఫాక్టర్‌ను నిర్వహించడం వలన లోవోల్టేజి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవడం వలన సాధ్యమైందన్నారు. ప్రతిఒక్కరు నిబద్ధతతో పనిచేస్తూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. ఇక ముందు కూడా మరింత నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడానికి అహర్నిశలు కషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

- ఏఎన్‌ఓ లెఫ్టినెంట్ గణేష్



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రతి విద్యార్థి విద్యతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని ఏఎన్‌ఓ లెఫ్టినెంట్ గణేష్ అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ 2023-24 సంవత్సరంనకు చెందిన 30మంది ఎన్సిసి విద్యార్థులకు పరీక్షలను నిర్వహించడం జరిగింది.వీరిలో 30 మంది ఎన్సిసి కాడెట్స్ 100% ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు బుధవారం ఎల్బీ కళాశాలలో టెన్‌టిబెటాలియన్ వరంగల్ వారి నుండి బి సర్టిఫికెట్ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, వారు ఇప్పుడున్న పరిస్థితిలో సెల్‌ఫోన్ లకు పరి మితం కాకుండా ఉండాలని ఇంటర్నెట్ ను విజ్ఞానాన్ని ఆస్వాదించి, చెడును విసర్జించాలని అన్నారు. ఎన్సిసి విద్యార్థులు శారీరక దఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసంగా ఆరోగ్య వంతులుగా ఉండేందుకు అవకాశాలు ఉన్నాయని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసిలో చేరి దేశభక్తి పెంపొందించుకొని, పరిపాలన విధానంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ఎన్సిసి చేసి 'బీ' సర్టిఫికెట్ పొందిన ప్రతి విద్యార్థి విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో, పై చదువులలో ప్రత్యేక కోట ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాసైన విద్యార్థులకు స్థానిక ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్ ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్సిసి సర్జంట్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి బ్యాంక్ నూతన శాఖకార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ధనలక్ష్మి నూతన బ్యాంక్ శాఖను బుధవారం హనుమ కొండ లో ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బొమ్మినేని రవీందర్ రెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి కెరడాయ్ ప్రెసిడెంట్, తోట సంపత్ కుమార్ వరంగల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారుల శ్రేయస్సు కోసం ఆలోచించి అందరికీ ఉపయోగపడే విధంగా బ్యాంకు సేవలను నగర ప్రజలకు అందించడంలో ముందుండి ఖాతాదారులను పెంచుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధనలక్ష్మి బ్యాంకుకు సుమారు 97ఏళ్ల చరిత్ర ఉందని హనుమకొండ నగరంలో ధనలక్ష్మి బ్యాంక్ శాఖను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ధనలక్ష్మి బ్యాంక్ జనరల్ మేనేజర్ జోహ వర్గీస్, రీజినల్ హెడ్ కే.సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ కే.హిమ బిందు మాట్లాడుతూ మాబ్యాంకు సేవలను కస్టమర్ల సలహాలను తప్పకుండా పరిగణలోకి తీసుకొని నగరవాసులకు బ్యాంక్ సేవలను అందిస్తామని తెలిపారు.

రైతులు పండ్ల తోట పెంపకానికి దరఖాస్తులు

ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



నవతెలంగాణ-పరకాల

రైతులు పండ్లతోటల పెంపకం మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న, చిన్న కారు రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో హార్టికల్చర్ పంటల మంజూరు కొరకు రైతులు దరఖాస్తు చేసుకునేలా ఆయా గ్రామాల కార్యదర్శిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మండలానికి 70 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం కొర కు నిధులు మంజూరయ్యాయని అందుకు రైతులు ఐదు ఎకరాల లోపు, ఆపై ఉన్న అర్హత గల రైతులు పట్టా పాసు పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ తో అప్లై చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల పెంపకానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్, ఏపీవో ఇందిరా పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పూజల శివకృష్ణకు డాక్టరేట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయ జంతు విభాగ పరిశోదకుడు పూజల శివకృష్ణకు డాక్టరేట్ ప్రకటించినట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహచారి తెలిపారు. ఖమ్మం జిల్లా కామేపల్లికి చెందిన డాక్టర్ పూజల శివకృష్ణ ఇన్‌విట్రో అండ్ ఇన్ సిలికో హైపోగ్లైకెమిక్ ఎఫెక్ట్ ఆఫ్ ఫైటో కెమికల్స్ ఐసోలేటెడ్ ఫ్రం ది లీవ్స్ ఆఫ్ కాస్టస్ ఇగ్నెయస్ అనే అంశంపై విభాగసహా ఆచార్యులు డాక్టర్ మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజల శివకృష్ణను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

విత్తనాల కొరత లేదు : వ్యవసాయ అధికారి వినోద్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని రైతులకు విత్తనాలు కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోనీ శివశంకర్ విత్తన డీలర్ షాపును సందర్శించి జిల్లాలోని రైతులకు పలు సూచనలు చేశారు. జనగామ జిల్లాలో పత్తి, వరి, మరి ఇతర విత్తనాలు కూడా అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని, అలాగే రైతులు విత్తనాలను కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని, లూస్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనకూడదని, పత్తి విత్తనాలను జిఈఏసి అప్రూవల్ ఉన్న పాకెట్లను మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ సీజన్‌కు సంబంధించి జనగామ జిల్లాలో గ్రామాలలో రైతులకు విత్తనాల కొనుగోళ్లపై ఏఈఓల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

కస్తూర్బాలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపల్ గీత



నవతెలంగాణ-బచ్చన్నపేట

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ గీత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి ఇంటర్మీడియట్ సీఈసీలో 20 సీట్లు, ఎంపిహెచ్‌డబ్ల్యు 15 సీట్లు ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీరులయ్యారని ఆమె తెలిపారు. జూన్ మొదటి వారం నుండి క్లాసులు జరుగుతాయని అన్నారు.ఏమైనాసందేహాలు ఉంటే 98663 79272 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.



టీపీటీఎఫ్ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టిపిటిఎఫ్ ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం టిపిటీఎఫ్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టిపిటీఎఫ్ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సింహారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, ఆహ్వానితులుగా ఫెడరేషన్ సీనియర్ నాయకులు డి.నరసింహారెడ్డి, టి.రామచంద్రం, సీహెచ్.రవీందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఎపిటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి టిపిటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.నర్సింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు వై.వజ్రయ్య, బి.వెంకన్న, సత్యనారాయణ రెడ్డి, అంకుషావలి, జే.రాజేందర్ మండల బాధ్యులు ఏ.రాజారెడ్డి, వర ప్రసాద్, వి.వసంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ గొంగడికి యునెస్కో గుర్తింపుపై హర్షం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలుగురాష్ట్రాల్లో కురుమల సామాజికవర్గానికి సాంప్రదాయ వస్త్రంగా వస్తున్న గొంగడిని యునెస్కో గుర్తిస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా కురుమ రాజ్యాధికార పోరాట సమితి ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు బడికే కృష్ణ స్వామి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర తదితరులు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 47 విశిష్ట చేనేత సాంప్రదాయ వస్త్రాలు ఉన్నట్లు గుర్తించింది. చలికాలంలో వెచ్చగాను, ఎండాకాలంలో చల్లగాను, వర్షాకాలంలో మనిషిని తడవకుండా ఉండడం తదితర కారణాలతో గొంగడికి ఇందులో ప్రత్యేక స్థానాన్ని ఇస్తున్నట్లు యునెస్కో ప్రతినిధులు తెలిపారు.

ప్రమాదవశాత్తు పెద్దవంగర వాసి మృతి



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రమాదవశాత్తు మండల వాసి మృతి చెందిన ఘటన తొర్రూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని సోమ్ల తండాకు చెందిన జాటోత్ యాకన్న కు భార్య రజిత, ఇద్దరు కుమారులు వినీత్, నవనీత్ సంతానం. ఈ నెల 28 న తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు గ్రామ శివారు పటేల్ గూడెంలో తన జేసీబీ తో సోదరుడు జాటోత్ కృష్ణ (డ్రైవర్)తో కలిసి తాటిచెట్లను తొలగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టు యాకన్న మీద పడబోతుండగా తప్పించబోయి అతనికి జేసీబీ బకెట్ బలంగా తాకింది. వెంటనే యాకన్నను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పచ్చి రొట్టతోనే అధిక లాభాలు

- మండల వ్యవసాయ శాఖ అధికారి కోరిక జై సింగ్

నవతెలంగాణ-తాడ్వాయి

పచ్చిరొట్ట ఎరువులు వాడడం ద్వారా మంచి లాభాలు వస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోతో కలిసి పచ్చి రొట్ట విత్తనాలను అందజేశారు చేశారు. పచ్చిరొట్టపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి జైసింగ్ మాట్లాడుతూ 60 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సేంద్రీయ ఎరువులు వాడడం ద్వారా భూమి సారవంతం కావడంతో పాటు మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. జీలుగా 30 కిలోల బ్యాగుకు రూ.1116 అని అన్నారు. రసాయన ఎరువులను తగ్గించి, సేంద్రియరులను రైతులు వాడాలని సూచించారు. వ్యవసాయ కార్యాలయంలో పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డుతో సంప్రదించాలన్నారు. ఈ వానాకాలం సాగు చేసే వారి, మొక్కజొన్న, విరప పంట రైతులు విత్తనాలు తీసుకునేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు జెస్సి రవికుమార్, భవాని, ఫయాజ్, పిఏసిఎస్‌సి ఈఓ స్వాతి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనుల తనిఖీ

నవతెలంగాణ-ములుగు (కన్నాయిగూడెం)

ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేసి పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కన్నాయిగూడెం మండలం ఐలాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టిక, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఐలాపురం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు జీవన ఆర్థిక పరిస్థితి ఏ విధంగా మెరుగుపరచుకోవాలో పలు సూచనలు చేశారు. ఐలాపురం గ్రామంలోని భీమ్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన పాఠశాలను, ఐటీడీఏ ఆశ్రమం పాఠశాలల పరిస్థితులను పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరంలోపు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, గ్రామంలో పారిశుధ్య పనులు నిరంతరం జరగాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బీటీ-2 పత్తి విత్తనాలు వాడొచ్చు : సంతోష్

నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వం గుర్తించిన బీటీ-2 టెక్నాలజీ ఏ పత్తి విత్తనాలైనా రైతులు వాడొచ్చునని మండల వ్యవసాయ అధికారి ఎం.సంతోష్ తెలిపారు.బుదవారం వ్యవసాయ శాఖ గ్రామాలలో పెగడపల్లి, భూపాల్ నగర్, ఇంచర్ల, జగ్గన్నపేట, జాకారం, దేవగిరి పట్నం, మహమ్మద్‌గౌస్‌పల్లిలో రైతులకు విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తనాలు వాడే విధానంపై అవగాహన కల్పించారు. కొందరు రైతులు ఒకే రకమైన ఒకే కంపెనీకి చెందిన బాగా దిగుబడి వస్తాయని ఒకే రకం వేయడం జరుగుతుందన్నారు. అలా కాకుండా రైతులు అన్ని కంపెనీల విత్తనాలు బీటీ-2 టెక్నాలజీకి సంబంధించినవి అని గమనించాలని సూచించారు. వ్యవసాయ శాఖ వద్ద రైతులకు అందుబాటులో పచ్చి రొట్ట ఎరువులైన జీలుగా, జనములు 60 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయనీ, రైతులు భూమి పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని ములుగులోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో తీసుకోవాలన్నారు.

పాఠశాలల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- ధాన్యం కొనుగోలు ముగింపు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్తీలో ఎంపీయూపీఎస్, ఉర్దూ మీడియం ఎంపీయూపీఎస్ పాఠశాలలు, శామీర్పేట్‌లోని జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, ఎల్లంల ఎంపీపీఎస్ పాఠశాల,బాణాపురం పరిధిలో గల ఎంపీపీఎస్ పాఠశాలల్లో విస్తృత పర్యటన చేపట్టి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోని లైట్‌లు, ఫ్యాన్‌ల మరమ్మతుల పనులను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తాగునీటి సంపులు, వాష్ ఏరియా ప్లాట్ ఫాం, ట్యాప్‌లను తనిఖీ చేసి, పకడ్బందీగా నిర్మించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 291 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టగా, ఇప్పటికే 93 పాఠశాలల్లో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతుల పనులను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.



ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి...

అనంతరం రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి, వెల్ది గ్రామాల్లో ని ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించారు. సేకరించిన ధాన్యం, తరలింపు, తేమ శాతం గురించిన తదితర వివరాలను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 1 నుంచి రుతుపవనాలు రానున్నందున, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతోందని, ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు వచ్చినందున, మిగిలి ఉన్న ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తిచేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటికే 185 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైనట్లు తెలిపారు. ఇప్పటివరకు 24,559 మంది రైతుల నుంచి 1,25,163.360 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 23,413 రైతులకు రూ.256.18 కోట్లు చెల్లించడం జరిగిందని తెలిపారు.



అలాగే లారీల్లో ఎప్పటికప్పుడు ధాన్యం బస్తాలను లోడ్ చేసి, మిల్లులకు వెంటనే తరలించాలని, అదే విధంగా మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ త్వరగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను వెంటవెంటనే ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తద్వారా సకాలంలో రైతులకు చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఈ తనిఖీలో ఆయన వెంట డీఈఓ రాము, డీసీఎస్ఓ రోజా రాణి, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంసీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలను బహిర్గతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల పేర్లను బహిర్గతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం డిమాండ్ చేశారు.బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో రవీందర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ధర్మబిక్షం మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను బహిర్గతం చేసి నోటీస్ బోర్డులో పెట్టాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తుందని, ట్యూషన్ ఫీజు మొత్తం ముందుగానే చెల్లించాలని తల్లిదండ్రులకు మెసేజ్ పెడుతూ ఇబ్బంది పడుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొందిదని మండిపడ్డారు.ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి వసూలు చేస్తున్నాకానీ అధికారులలో మాత్రం ఎలాంటి స్పందన కనిపించడంలేదని విమర్శించారు. కనీసం పాఠశాలకు పర్మిషన్ లేకుండానే అడ్మిషన్లు చేస్తున్నప్పటికిని విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. సిబియాస్ పాఠశాలలో అడ్మిషన్ ఫీజు రూ. 5000 పైగా వసూలు చేస్తున్నారు అన్నారు. ఈ-టెక్నో, ఐఐటీ, ఇంటర్నేషనల్, ఒలంపియడ్, డిజి అని ప్రత్యేక పేర్లు పెట్టి విద్యార్థులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు అన్నారు. కావున విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దోసగాని సుమా, జిల్లా సహాయ కార్యదర్శి విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.





ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లాలోని ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని ప్రాజెక్టనగర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ షభరీష్‌తో కలిసి సందర్శించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కురిసిన భారీ వర్షాలను అంచనా వేసి ప్రాజెక్టనగర్ గ్రామం ముంపుకు గురి కాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై గ్రామస్తులతో మాట్లాడారు. వాటికి సంబంధించిన పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసి తమకు వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం వెంటనే పనులు ప్రారంభమవుతాయని, ఎవరు ఆదోళన చెద్దవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ కే.నారాయణ, గోవిందరావుపేట మండల డిఈసి హెచ్.శ్రీనివాస్, తాడ్వాయి మండల డిఈ సదయ్య, ఏఈ హర్షద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ములుగు : ఊరట్టం గ్రామ సమీపంలో ఉన్న తూముల వాగు వద్ద కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్‌తో కలిసి ముంపు ప్రాంతమైన ఉరట్టం గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని ఊరట్టం గ్రామ సమీపంలో ఉండే తూముల వాగు కోతకు గురి అవుతుండడంతో ఈ ప్రాంతంలో సీసీ వాల్ నిర్మించాలని వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట కరకట్ట నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ కార్యనిర్వాహక అధికారి కె.నారాయణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, తాడ్వాయి మండల డిఈ సదయ్య ఏఈ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

నవతెలంగాణ-ములుగు

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, గడువులోపు ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఈవో పాణిని, ఐటీడీఏ డీడబ్ల్యూ పొంచంతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని, ఏకరూప దుస్తులు గడువులోపు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతుల పనులను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డిడబ్ల్యూఓ స్వర్ణలత లెనిన్, డిసిపిఓ ఓంకార్, ఏఈలు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలతో మేడారం పూజారుల ధర్నా



- సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం : మంత్రి సీతక్క



నవతెలంగాణ-తాడ్వాయి

సమస్యల పరిష్కారం కోసం పూజారుల సంఘం, సమ్మక్క సారలమ్మ జాతర మేడారం ఆధ్వర్యంలో పూజారులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజార్ల సంఘం కార్యదర్శి చందా రఘుపతి రావు, సిద్ధబోయిన స్వామి, కొక్కెర రమేష్ మాట్లాడుతూ వరంగల్ సెంట్రల్ జైలు ఎదుట మేడారం ఆలయం పేరిట కేటాయించిన స్థలంలో నిర్మించిన ధార్మిక భవనం భద్రకాళి ఆలయ పూజారులు కబ్జా చేసుకుంటున్నారని మండిపడ్డారు. వరంగల్ సెంట్రల్ జైలు ఎదురుగా 1014 గజాల స్థలాన్ని మేడారం ఆలయ సౌకర్యాల నిమిత్తం 1993 సంవత్సరంలో దేవాదాయ శాఖ మేడారం పేరిట కేటాయించారని తెలిపారు. ఆ భూమిలో ఏర్పాటు చేసిన ధార్మిక భవనాన్ని భద్రకాళి ఆలయ అర్చకులు, అధికారులు తమకు దక్కకుండా వేద పాఠశాల పేరుతో దక్కించుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేకు, మంత్రులకు వినతులు సమర్పించిన పట్టించుకోకపోవడంతో న్యాయం జరగాలని నిరసన దిగామని సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గిరిజన పూజారులు తెలిపారు. ధర్నా నిర్వహిస్తున్న పూజారుల సంఘానికి తుడుందెబ్బ మహిళా రాష్ట్ర అధ్యక్షులు ఇర్ప విజయ, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. సమస్య పరిష్కరించకపోతే ఎంత దూరమైనా సమస్యను తీసుకెళ్లి అంచలంచెలుగా ఉద్యమిస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క మేడారం ధర్నా వద్దకు చేరుకున్నారు. పూజారులతో మాట్లాడారు. వారి సమస్యలను వారి దగ్గర ఉన్న ఆధారాల ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మేడారం పూజారుల సంఘంలోని పూజారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పూజార్లు మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన మునేందర్, సిద్ధబోయిన స్వామి, కొక్కెర రమేష్, కాకా సారయ్య, కాక అమృత, కాక వెంకటేశ్వర్లు, సమ్మక్క, సారమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు, ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతరలో పారిశుద్ధ్య లోపం



నవతెలంగాణ-మంగపేట

నిన్నటి వరకు ఎటు చూసినా ఇసుక వేస్తే రాలని జనాలు చలువ పందిళ్ళ నీడలో అన్నదానాలు, ఉత్సవమూర్తుల ఊరేగింపులు, సందర్శకుల కేరింతలతో కళకళలాడిన మల్లూరు హేమాచలం నేడు ఎటు చూసినా ఎంగిలి విస్తారాకులు వాడి పడేసిన ప్లాస్టిక్ కవర్లతో కలతప్పి వెల వెల పోతూ పారిశుద్ధ్య లోపానికి పరాకాష్టగా కనిపిస్తుంది. ఎండోమెంట్ అధికారుల ప్రణాళిక లోపమో..? నిర్లక్ష్యమో..? కానీ జాతరకు తరలివచ్చిన సందర్శకులు మరుగుదొడ్లు మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాల వెనుక ప్రాంతంలో బహిర్భూమికి వెళ్లడం మూలంగా జాతర పరిసరాలు కంపు కొడుతున్నాయి. గత నాలుగు రోజులుగా దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఆలయ అధికారులు సానిటైజేషన్ కార్యక్రమాలు చేపట్టక పోవడం మూలంగానే చింతామణి జలదారకు వెళ్లే మార్గంలోనూ క్షేత్ర పాలకురాలు ధైత వెనుక భాగంలోని పరిసరాలు తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయని యాత్రికులు ఆరోపిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం నాడు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో యాత్రికులు భుజించిన ఎంగిలి విస్తారాకులు ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు ఎక్కడి వక్కడే కుప్పలు కుప్పలుగా పోగులు పడి ఉన్నాయి. శుభ్రం చేయించవలసిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం మూలంగానే పారిశుద్ధ్యం పేరుకుపోయిందని విమర్శలు వినవస్తున్నాయి. లక్షల్లో ఆదాయం వచ్చే ఆలయంలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలోను, పారిశుద్ధ్య నిర్వహణలోనూ సంబంధిత అధికారులు విఫలమయ్యారని ఆలయానికి వస్తున్న యాత్రికులు బహిరంగంగానే చర్చించుకోవడం గమనార్హం.



వల్లెంకుంటలో నేత్రాలు దానం

అభినందించిన పలువురు



నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన వేముల జగ్గారావు (82) అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యానికి గురై బుధవారం మృతి చెందాడు. అయితే మృతుడు ముందస్తుగా తాను చనిపోయిన తరువాత తన నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లుగా తెలిసింది. మృతుని కుమారుడు వేముల నర్సింగరావు, కూతుర్లు శ్రీలత, శ్రీదేవి, హరిప్రియలు గోదావరిఖని పట్టణంలోని 8వ కాలనీ సదాశేయా పౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేసినట్లుగా తెలిపారు. పౌండేషన్‌కు దానం చేసిన నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న మృతుడు జగ్గారావుతోపాటు కుటుంబ సభ్యులను మండలంలోని పలువురు అభినందించారు. కాగా నేత్రదానం చేయడం గ్రామంలో ఇదే ప్రథమం కావడం విశేషం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
4
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

చెరువులను ఆక్రమించవద్దు : ఇరిగేషన్ డీఈ వినయ్

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల పెద్ద చెరువులో ఆక్రమణలను బుధవారం ఇరిగేషన్ డిఈ వినయ్, ఏఈ మౌనిక ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ చెరువులో గత కొన్ని రోజులుగా చెరువులో మట్టి పోసి రోడ్డుగా మారుస్తూ ఉండడంతో ఇందులో భాగంగా కబ్జాకు గురవుతున్న కుమ్మరికుంట్ల పెద్దచెరువు అక్రమణాలపై **'నవతెలంగాణ'** దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన డిఈ, స్థలాన్ని పరిశీలించారు. దారి కోసం వేసిన చెరువులో అడ్డంగా మట్టిపోసి రోడ్డుగా మార్చుకోవడంతో మట్టిని పోయవద్దని ఆదేశించారు. చెరువులో పోసిన మట్టిని పూర్తిగా తొలగించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో విస్తీర్ణం గురించి పూర్తి సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దు రాళ్లను వేయనున్నట్లు వారు తెలిపారు.

విత్తన షాపులలో ఏడీఏ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-బయ్యారం

వానకాలం సీజన్ ప్రారంభం అవుతున్న క్రమంలో బుధవారం మండలంలో బయ్యారం, కొత్తపేట గ్రామాల్లో డివిజనల్ ఏడీఏ ముప్పిడి శ్రీలక్ష్మీ నారాయణ ఆకస్మికంగా విత్తన షాపులను తనిఖీ చేశారు. ధరల పట్టిక, స్టాక్ బోర్డ్, స్టాగ్ రిజిస్టర్, క్యాష్ బిల్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ అన్నిటిని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం బయ్యారం, మదిన ట్రేడర్స్, బిస్మిల్లా ట్రేడర్స్ షాపులలో తనిఖీ చేశారు. షాపులలో రైతు వారీ వివరాల రిజిస్టర్ మెయిన్‌టైన్ చేయనందున షాపు యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ కమిషనర్ కొత్తగా రైతు వారీ వివరాల రిజిస్టర్ ప్రవేశ పెట్టడం జరిగిందని, షాప్ యజమాలకు ఏడీఏ రెండు రోజులే సమయం ఇచ్చినందువల్ల రిజిస్టర్ తెచ్చుకొని పకడ్బందీగా రోజు వారి విధిగా మెయింటైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ నాయక్ పాల్గొన్నారు.



డంపింగ్ యార్డ్‌కు నిప్పు - పొగతో ఉక్కిరిబిక్కిరి

నవతెలంగాణ-మరిపెడ

డంపింగ్ యార్డ్‌కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తండావాసులు ఉక్కిరి బిక్కిరి అయిన సంఘటన బుధవారం మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన ప్రకారం వివరాలు... మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కున్యతండ సమీప డంపింగ్ యార్డుకు గుర్తు తెలయని వ్యక్తులు పెట్టిన నిప్పుతో మంటలు చెలరేగి పొగతో తండావాసులకు ఉక్కిరిబిక్కిరి గురిచేసిందని ఆ తండకు చెందిన పలువురు యువకులు తెలిపారు. డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నుండి తొలగించాలని గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నామని వారు పేర్కొన్నారు. అయినా మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో డంపింగ్ యార్డ్‌లో చెత్తాచెదారం వేయడమే కాక దాంట్లో నిప్పు పెట్టడంతో తండ పక్కనే పొగ ఇండ్లలోకి వచ్చి వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీ లాంటి వారికి ఈ పొగతో అస్వస్థకు గురయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సోషల్ మీడియాలో వీడియోలు తండావాసులు వైరల్‌చేయగా మున్సిపల్ శానిటేషన్ ఇన్చార్జి వీరన్న ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ట్యాంకర్‌తో మంటల్ని ఆర్పివేశారు. ఈ ఆందోళనలో తండకు చెందిన వెంకన్న, కిషన్, రవి, సాయికుమార్, సురేష్, రవి, మధు, రమేష్, అజయ్, సునీల్, సూర్య, నవీన్, శాంతయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకం



నవతెలంగాణ-తొర్రూరు

మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కుశానో- హ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో తొర్రూర్‌కు చెందిన శ్రీధర్ కరాటే అకాడమీ విద్యార్థి గాధగాని శివతేజ, కరాటే మాస్టర్ సోమ శ్రీధర్ పోటీలలో పాల్గొని విజయకేతనం ఎగరవేసి బంగారు, వెండి పతకాలతో బుధవారం భారత్‌కు చేరుకున్నారు. ఈనెల 26న జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో గాదగాని శివతేజ అండర్ టెన్ ఇయర్స్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ ఈవెంట్లో కటాస్ కేటగిరిలో ఫైనల్ రౌండ్‌లో శ్రీలంకకు చెందిన ప్లేయర్‌ను ఓడించి బంగారు పతకం సాధించాడని శ్రీధర్ తెలిపారు. అలాగే బ్లాక్ బెల్ట్ అబౌ 30 ఇయర్స్ సీనియర్స్ కేటగిరిలో కటాస్ భాగంలో కరాటే మాస్టర్ శ్రీధర్ ఫైనల్ గ్రౌండ్లో మలేషియాకు చెందిన ప్లేయర్‌తో రన్నరప్‌గా నిలిచి వెండి పతకం సాధించారు. ఈ పోటీలలో తొమ్మిది దేశాల నుండి 260 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొని విజయం సాధించినందుకు కరాటే మాస్టర్ సోమ శ్రీధర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి, శిక్షణ ఇచ్చిన మాస్టర్‌కు ఈ విజయం అంకితం అని శివతేజ కృతజ్ఞతలు తెలిపారు.

అమరవీరులకు నివాళులు : గౌని ఐలయ్య



నవతెలంగాణ-బయ్యారం

భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం రక్త తర్పణ చేసిన కాచనపల్లి అమరవీరుల ఆశయ సాధనలో అంకితం అవుతామని, వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. కాచనపల్లి అమరవీరుల 33వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి కాచనపల్లి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యం బూటకపు ఎన్కౌంటర్లు చేయిస్తుందనటానికి సజీవ ఉదాహరణే గొందిగూడెం, కాచనపల్లిలలో చేసిన బూటకపు ఎన్కౌంటర్లని, కాచనపల్లి ఎన్కౌంటర్ జరిగి 33 ఏళ్ళు అవుతున్నా ఇప్పటికీ తమ త్యాగాలు మన బాధ్యతను గుర్తు చేస్తున్నాయని వారు అన్నారు. విప్లవద్యమంలో అమరులైన కాచనపల్లి, గొందిగూడెం అమరవీరులకు విప్లవ జోహార్లు వారు తెలిపారు. వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ నాయకులు బీరెడ్డి సంగన్న, కూనూరి యుగేందర్, జర్రిపోతుల బుచ్చయ్య, వీరబోయిన ఐలయ్య, ఏనుగుల మురళి, కొదుమూరి నాగేశ్వర రావు, చల్ల సత్యం, సోమారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధ అంధకారంలో మున్సిపాలిటీ..?

- పట్టించుకోని పాలకవర్గం అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

గతవారం రోజులుగా మరిపెడ మున్సిపాలిటీ అర్ధ అంధకారంలో ఉంటుంది. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉన్నాయి. అందులో ప్రధానంగా పట్టణ కేంద్రంలోని స్థానిక మహబూబాబాద్ క్రాస్ రోడ్డు నుండి సాయిబాబా గుడి వరకు వీధిలైట్లను, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ లైట్లు ఏర్పాటు చేనప్పటి నుండి వివిధ ప్రమాదాలతో పలు స్తంభాలు నేలకొరిగి విరిగి పోగా, మరికొన్ని స్తంభాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. అంతేగాక కార్గిల్ సెంటర్ బస్టాండ్ సెంటర్ మధ్యలో గత వారం రోజుల నుండి సెంటర్ లైటింగ్ వెలగటం లేదని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ సెంటర్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మధ్యలో జాతీయ రహదారి రోడ్లు బొందలు బొందలుగా ఉండడం, దానికి తోడు సెంట్రల్ లైటింగ్ వీధి లైటు వెలగకపోవడంతో వాహనదారులకు రాత్రివేళల్లో ఇబ్బందులకు గురవుతున్నారని పట్టణవాసులు పేర్కొన్నారు. ఈ సంఘటన మున్సిపాలిటీ అధికారులు సైతం చూసినప్పటికీ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటోనని పలువురు పట్టణవాసులు వాపోతున్నారు. పట్టణ నడిబొడ్డులో ఉన్న సెంట్రల్ లైటింగ్ పరిస్థితి ఇలా ఉంటే వివిధ వార్డులలో ఉన్న ఆవాస ప్రాంతాల వీధిలైట్లు పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఇంత జరుగుతున్న పాలకవర్గం సభ్యులు గానీ, సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. లైట్ల పేరుతో వాటి రిపేర్ పేర్లతో నెల నెల బిల్లులు పెడుతున్నప్పటికీ పాలకవర్గం ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ లైట్లను రిపేర్ చేసి వాటిని వెలిగే విధంగా చూడాలని పట్టణ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, డీఈవో రామారావు



నవతెలంగాణ-మహబూబాబాద్

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. బుధవారం మహబూబాబాద్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలైన వీరారం తండా, గుండ్లబండా తండా, శ్రీరామ్ తండా మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు. పనులు నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ప్రశాంత్ మున్సిపల్ ఏఈ సురేష్‌లు ఉన్నారు.

నెల్లికుదురు : అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీ వో కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అధ్యక్షతన బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లతో పాఠశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ మండలంలోని మొత్తం 31 పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల మరమ్మతులు, మేజర్ మైనర్ రిపేర్లు, విద్యుత్ సౌకర్యం తదితర అభివృద్ధి పనుల నిర్వహణకు ఎంపిక చేసిందని చెప్పారు. ఆపాఠశాలల్లో పనుల నిర్వహణకు ఇంజనీర్ల నివేదికల ప్రకారం రూ. కోటి 11 లక్షల అంచనా వేయడం జరిగిందని, ప్రతి పాఠశాలకు ప్రస్తుతం 25 శాతం నిధులు మంజూరై అమ్మ ఆదర్శ పాఠశాల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని చెప్పారు. సంబంధిత నిధులతో పనుల నిర్వహణ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు చాలా పాఠశాలల్లో పనుల నిర్వహణ నత్తనడకన నడుస్తుందని, ఇకనుండి పనుల నిర్వహణలో వేగం పెంచాలని చెప్పారు. పనుల నిర్వహణలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 7 లోపు పూర్తి చేయాలని తెలిపారు. పనుల పురోగతిపై ప్రతిరోజు జెడ్పీ సీఈవోతో పాటు జిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షిస్తూ నివేదికను రోజువారీగా కలెక్టర్‌కు సమర్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు, ఎంఈవో అధికారి గుగులోతు రాము, ఏపిఎం వరదయ్య, ఏఈఈ రాజు, ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్, సిఆర్పిలు బి.కవిత, జె.కవిత, బి.వీరస్వామి, మెసేంజర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల : మండలంలోని చిన్న కిష్టాపురం, అంజనాపురం గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వాట్సల్ తోపో మాట్లాడుతూ పాఠశాలల పునః ప్రారంభంలోగా మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మత్తుల పనులను పరిశీలించిన వారిలో ఎంపిడివో మంగమ్మ, ఎంపివో రజిని, ఎఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సరిత, క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ అధికారుల వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎక్సైజ్ అధికారుల వేధింపులతో గిరిజన వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మనపల్లి శివారు కపూర్య తండాకు చెందిన భీముడు అనే వ్యక్తి 9 ఏళ్ల క్రితం గుడుంబా విక్రయిస్తూ పట్టు పడడంతో ఎక్సైజ్ అధికారులు కేసులు పెట్టారు. అప్పటి కేసును ఆసరాగా చేసుకుని ఆ కేసు తొలగించాలంటే 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, భౌతిక దాడికి పాల్పడ్డారని బాధితులు ఆరోపించారు. దీంతో మనస్థాపం చెందిన బీముడు వేధింపులు తట్టుకోలేక పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో కుటుంబ సభ్యులు తొర్రూర్‌లోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. దీంతో బాధితులు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎక్సైజ్ అధికారులను సస్పెండ్ చేయాలి : జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

తొర్రూరు : అకారణంగా గిరిజన కుటుంబంపై దాడి చేసి, భీముడి ఆత్మహత్యాయత్నానికి కారణమైన ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులపై పూర్తి విచారణ జరిపి వారిని సస్పెండ్ చేయాలని స్థానిక జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాసు జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఎక్సైజ్ అధికారులపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఎక్సైజ్ అధికారుల కనుసన్నలోనే బెల్ట్ షాపులు, గుడుంబా దందా జరుగుతుందని, అధికారులు వారితో సిండికేట్ అయి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సంఘటనపై పూర్తి న్యాయవిచారణ జరిపించాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఐదు లీటర్ల సారా పట్టుకున్నాం : ఎక్సైజ్ ఎస్సై తిరుపతి

రోజువారి దాడుల్లో భాగంగా కపూర్యా తండాకు వెళ్ళామని, నునావత్ భీముడు ఇంట్లో ఐదు లీటర్ల సారాయి దొరికిందని, అట్టి సారాను తీసుకొస్తుండగా మాకు అడ్డుపడ్డారని ఎక్సైజ్ ఎస్సై తిరుపతి వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఉదయం వెళ్లిన ఇద్దరు కానిస్టేబుల్స్ పేర్లు చెప్పడానికి సదరు ఎస్సై తిరుపతి నిరాకరించారు. భీముడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంటే తొరూరు ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువచ్చి చికిత్స చేయించామని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ఎస్సై తిరుపతి తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్



నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులను మోసం చేసి ఆర్థికంగా నష్టం చేసే విధంగా నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై పిడి ఆక్టు పెట్టే విధంగా ప్రభుత్వం చట్టం చేసిందని మహబూబాబాద్ వ్యవసాయ అధికారి ఎస్.తిరుపతి రెడ్డి, రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉత్తర తండా నేతాజీ తండా పెనుగొండ అగ్రిమాల్‌లో తనిఖీలు నిర్వహించారు. విత్తన దుకాణాలలో నిల్వ ఉన్న మిరప, పత్తి విత్తన ప్యాకెట్లపై ఉన్న ఎమ్మార్పీ ధర, కంపెనీ పేరు, తయారీ తేదీ, లాట్ నెంబర్లను, బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో ఎస్ఐ మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

లైసెన్స్ డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి



గార్ల : రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి పంట సమయం ముగిసే వరకు భద్ర పరుచుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఎస్సై జీనత్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలలో తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతులకు విత్తన బిల్లులు ఇవ్వాలని, గడువు ముగిసిన విత్తనాలను రైతులకు అమ్మిన, షాపులలో నిల్వ చేసిన విత్తన యాక్ట్ ప్రకారం లైసెన్సు రద్దు చేయుటకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

గుట్కా విక్రయాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని కొత్తగూడ, గూడూరు మండలాలలో వేరువేరుగా గుట్కా అంబర్ విక్రయించే దుకాణాలపై బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. కొత్తగూడ మండల కేంద్రంలో సిఐ బాబురావు ఆధ్వర్యంలో దుకాణాలపై దాడులు నిర్వహించి గుట్కా అంబర్‌లను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నిషేధించినందున ఇక విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గూడూరు మండల కేంద్రంలో ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి దుకాణదారులను హెచ్చరించారు.

పలు షాపులపై పోలీసుల దాడులు



తొర్రూరు : ప్రభుత్వ నిషేధిత గుట్కా, పాన్ మసాలాలు ఎవరు అమ్మినా, కొన్నా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గుట్కా, పాన్ మసాలా నిషేధించారని, నిషేధిత వస్తువులు అమ్మకూడదని వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ తొరూరు పట్టణంలోని పలు కిరాణా, జనరల్ దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించామన్నారు. పలు దుకాణాల్లో గుట్కాలు,పాన్ మసాలాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇకనుంచి ఎవరు ఇలాంటి నిషేధిత వస్తువులు అమ్మకూడదని తెలిపారు. దాడుల్లో ఎస్సై రాంజీ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను స్మరించుకుందాం

గార్ల : అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమాలు చేస్తున్న నాయకులను బూటకపు ఎన్‌కౌంటర్లు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను అణిచివేయడం కోసం పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి. సక్రు అన్నారు. స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో బుధవారం కాచినపల్లి అమరవీరులను స్మరిస్తూ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాచనపల్లి ఎన్‌కౌంటర్ జరిగి 34 ఏళ్ళు అవుతున్న ఇప్పటికీ అమరుల త్యాగాలు మరువలేమన్నారు. కాచనపల్లి అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దోపిడీలేని సమాసమాజం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మండల నాయకులు మట్టపల్లి, వీరభద్రం, మానియా, మంగయ్య, ప్రసాద్, శ్రీను, అన్వర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- డీఎం అండ్ హెచ్ఓ కళావతి భాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళల సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని డిఎంహెచ్ఓ కళావతి భాయ్ ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములకలపల్లి, మన్నెగూడెం, కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉప్పరపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలు, (సబ్ సెంటర్లు) సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలోపు నమోదు చేయాలని, సాధారణ ప్రసవాలను, ప్రోత్సహించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ఉన్న గైనకాలజీ డాక్టర్ చే పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, వైద్యాధికారి డాక్టర్ కవిత, డాక్టర్ దుర్గాభవాని, ఎంఎల్‌హెచ్‌పీలు రచన, ఆరోగ్య కార్యకర్త, రచన, రాఘవమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హోటల్స్ పై చర్య తీసుకోవాలి : కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు రకాల టిఫిన్స్, భోజనాలు అమ్ముతున్న హొటల్స్‌ను తక్షణమే తనిఖీలు నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి అధికారులను కోరారు. ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు దొంగ నిద్రను నటిస్తూ హొటల్స్‌లలో తనిఖీలు చేపట్టడం లేదని, కొన్ని హొటల్స్ యజమానులు శుభ్రత, పరిశుభ్రత పాటించటం లేదని, కల్తీ పిండి పదార్థాలు, నూనెలు, మసాలాలు విచ్చలవిడిగా వాడుతున్నారని ఆయన ఆరోపించారు. హొటల్స్ తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటిని, కల్తీ ఆహార పదార్థాలను వినియోగిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

పెద్దవంగర : టీపీటీఎఫ్ దశాబ్ది ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు సతీష్ టీపీటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ దేవేందర్ నాయక్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి, కోట మురళి, కోట వెంకటేశం, బొగ సురేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల ఎమ్మార్సీ కార్యాలయంలో టిపిటిఎఫ్ మండలాధ్యక్షుడు జి.బాలు, ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జె. రాజు, కె.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల శాఖ ఆధ్వర్యంలో టీపిటిఎఫ్ జెండాను జిల్లా కార్యదర్శి కొమిరే ఉప్పలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మీరా, ఆర్ ప్రవీణ్, మండల నాయకులు తీగల రమేష్, బి రవీందర్, జి.కిషన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు తల్లూరి రవీందర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు ఎనమాల యాకయ్య, నెమ్మది రామలింగం తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్: టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు బలాష్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మహబూబాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనము విద్యాసాగర్, సామ సత్యం, పాల్గొన్నారు.

గూడూరు : టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం టిపిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ మహబూబ్ అలీ, మండల అధ్యక్షులు సోమ రవి మండల కార్యదర్శి జి.నర్సయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి : యూటీఎఫ్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని బుధవారం విద్యాశాఖ ఏడీకి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏ. మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 3 నుంచి నిర్వహించే బడిబాటలో భాగంగా జిల్లాలో మూతపడిన పాఠశాలలో టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తూ సమన్వయంతో నమోదు పెరగటానికి ప్రణాళిక చేపట్టాలని కోరారు. డీఈవో కార్యాలయంలో కొన్ని సంవత్సరాలుగా డిప్యూటేషన్‌పై పనిచేస్తూ విద్యాబోధనకు దూరంగా ఉన్న టీచర్స్‌ను తిరిగి పాఠశాలకు పంపించాలని సూచించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అకాడమీక్ మానిటరింగ్ ఆఫీసర్ పోస్టులో ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా అర్హత ఉన్న వారినే నియమించాలని కోరారు. పాఠ్యపుస్తకాల పంపిణీ కేసముద్రం నుండి కాకుండా జిల్లా కేంద్రం నుండే మండలాలకు పంపిణీ చేసేలా ఏర్పాటు చేయాలని, పాఠశాలల మధ్యాహ్న భోజన బియ్యం సరఫరా మండల కేంద్రానికి లేక స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలకు చేస్తున్నారు. ఇలా కాకుండా నేరుగా పాఠశాలలకే పంపిణీ చేయాలన్నారు. పై సమస్యలు పరిష్కరించని ఎడల పోరాట కార్యక్రమాలు చేపడుతామన్నారు.

రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం

- మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులకు నాసిరకం విత్తనాలను అమ్మినట్లయితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో డీలర్లు వానాకాల పంటలపై తీసుకోవాల్సిన విషయాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే వారిపై విత్తన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, డీలర్లు అందరూ కూడా అమ్మినటువంటి విత్తనాల వివరాలు రైతు వారీగా రిజిస్టర్‌లో నమోదు చేసి రోజువారీగా వ్యవసాయ అధికారి,విస్తరణ అధికారులు రిజిస్టర్ ఫోటోలు తీసి జిల్లా వ్యవసాయ అధికారికి పంపించాలని తెలిపారు. డీలర్లు ఎవరైనా వ్యవసాయ శాఖ నిబంధనలు పాటించనట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వల్లంల ప్రవీణ్, వివిధ గ్రామాల విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం

అయ్యప్ప స్వామి మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా పెద్దినేని వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా తాటికొండ మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దూదిమెట్ల మోహన్ రావు, కోశాధికారిగా గుంజ వీరాస్వామి, ఈసీ మెంబర్స్ మచ్చ రామకృష్ణ, బస్వా శ్రీను, వంగ రవి, మద్దెలశివ, పోతుగంటి సుమన్, సూర్ణపాక ముని, లకావత్ బాలులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గిరిపురంలో జోరుగా ఉపాధి పనులు



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గిరిపురం గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 100 రోజుల పనులు జోరుగాసాగుతున్నాయి. బుధవారం ఉపాధి కూలీలు పనులకు వెళుతూ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నుండి చెరువు పూడికలు తీసీ, భూగర్భ జలాలు ఎండిపోకుండా, నీరు నిల్వ కోసం పాటుపడుతున్నట్లు కూలీలు తెలిపారు. ఉపాధి బిల్లులు త్వరగా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, వెంకన్న, వీరాస్వామి, పట్ల వంశీ, నవీన్, గోపరాజు మరియమ్మ, వెంకటమ్మ, సోమమ్మ, అక్కులమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై డిప్యూటేషన్ ఇవ్వడం హాస్యాస్పదం

- డీటీఎఫ్ మండలాధ్యక్షుడు మండల రాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

డిప్యూటేషన్‌పై వెళ్లిన వ్యక్తి స్థానంలో మరొకరికి డిప్యూటేషన్ ఇవ్వడం హాస్యాస్పదమని డిటిఎఫ్ మండల అధ్యక్షుడు మండల రాజు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్ నెల్లికుదురు పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా కాంప్లెక్స్‌లోని అన్నిరకాల బిల్స్ చేసే అర్హతఉన్న జి.గణేష్‌ని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీస్‌లో గత మూడు సంవత్సరాల నుండి డిఈఓ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండానే డిప్యూటేషన్‌పై వెళ్లారు. అతని స్థానంలో ప్రభుత్వ హై స్కూల్‌కి డిఇఓ ఆఫీస్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నరేంద్రబాబును డిప్యూటేషన్‌పై నియమించారు. దీనిపై అధికారులు విచారణ జరిపి గణేష్‌ని తిరిగి ప్రభుత్వ హైస్కూల్‌కి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భువనగిరి కుమారస్వామి, జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం..!

- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ-దంతాలపల్లి

మూడు నెలల క్రితం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. వారు చేస్తున్న విధులకు అదనంగా ప్రత్యేక అధికారుల బాధ్యత కేటాయించడంతో పర్యవేక్షణ కరువైపోయింది. దీంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. అంతేకాకుండా మురుగు కాలువలు నిండా నిండి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడునెలల క్రితం ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే లోకసభ ఎన్నికల కోడ్ రావడంతో వారు ఆ ఎన్నికల్లో నిమగ్నమైపోయారు. పర్యవేక్షణ చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఎన్నికలు ముగిసి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఇంకా కొన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల సందర్శన జరగడంలేదు. దానికి నిదర్శనం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి చెక్ పోస్టు సమీపంలో రహదారుల పక్కన మురుగు నిలువ నిలిచి దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు మాత్రం తాగునీరు, పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సమీక్షలు నిర్వహిస్తున్న అధికారుల్లో మాత్రం కదలిక కనిపించడం లేదు. ఇప్పటికైనా గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ప్రతి అధికారి గ్రామాల సందర్శన చేసి పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం అంతరాష్ట్ర చెక్పోస్ట్ ను బుధవారం రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంటు అధికారి లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు ఈ మధ్యకాలంలో నకిలీ విత్తనాలు ఎరువులు పిడిఎస్ బియ్యం ఇతర నిషేధితస్తులు ఇక్కడనుండి పోతున్నాయని సమాచారం అందడంతో రాష్ట్ర అధికారి ఈ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి నిషేధిత వస్తువులు మహారాష్ట్ర నుండి తెలంగాణకు తెలంగాణ రాష్ట్ర నుండి మహారాష్ట్రకు తరలిపోకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు ఒకవేళ వీధుల పట్ల నిర్లక్ష్యం వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట ఉమ్మడి వరంగల్ జిల్లా కరీంనగర్ జిల్లా అధికారులు ఉన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన హెచ్ పి పెట్రోల్ బంక్ ను భూపాల్ పల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ యజమాన్యం వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను అందించాలన్నారు. నమ్మకంతోనే వ్యాపారం నిలబడుతుందని తద్వారా తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల జక్కిరెడ్డి, మల్లారెడ్డి, లచ్చిరెడ్డి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి గ్రామీణ ప్రాంతాల్లో 22 పాఠశాలల్లో 160.29.లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పన పనులను చేపట్టినట్లు తెలిపారు. పెద్దాపూర్ లో 12.25 లక్షల, నేరేడుపల్లి లో 15.27 లక్షలు వజినేపల్లి 4.87 లక్షలు, రాంపూర్ లో 6 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులు పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పనకు నిధులు వెచ్చించి ప్రభుత్వ బడులలో మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభం నాటికి ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా సంపూర్ణంగా పూర్తి చేసి ఆహ్లాదకరంగా తయారు చేయాలని అన్నారు. బడులు బాగుచేసుకోవడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, విద్యార్థులు భోజనం తదుపరి చేతులు కడుక్కోవడానికి హ్యాండ్ వాష్ ప్లాట్ ఫారం ఉండాలని పేర్కొన్నారు. మనమే విద్యార్థులమైతే ఎలాంటి సౌకర్యాలు ఉంటే బావుంటుందని కోరుకుంటామో అదే స్థాయిలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం, కనీస సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించాలని ఆయన సూచించారు. ఖర్చుకు వెనకాడకుండా జిల్లాలో మరమ్మత్తులు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అంధించేందు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చురుకుగా జరుగుతున్నాయని అన్నారు. పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. నిధులు కొరత రాకుండా పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు మహిళా సంఘాలకు అంచనా ప్రతిపాదనలు మేరకు 25 శాతం ముందస్తు నిధులు మంజూరు చేశామని అన్నారు. పూర్తి అయిన పనులకు ఎలాంటి జాప్యం లేకుండా బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. చేపట్టిన పనులకు చెల్లించిన ప్రతి రూపాయి లెక్క పక్కాగా ఉండాలని, అందుకు రిజిస్టర్లలో నమోదులు చేయాలన్నారు. మరమ్మతులు చేపట్టకు ముందు, పనులు జరుగుతున్నపుడు, పనులు పూర్తి అయిన తదుపరి మూడు దశల ఫోటోలు భద్రపరచాలని తెలిపారు. పాఠశాలల మైదానాలు ఎత్తు, పల్లాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా చదను చేయాలని అన్నారు. నీళ్ల నిలిచే అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థలం ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో వివిధ రకాల పండ్ల మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ సురేష్ కుమార్, ఎంపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణంలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణం తదితర అంశాలపై వైద్య, టిజియండిసి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా 63 ఉప ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి చర్యలు చేపట్టగా 17 పూర్తి కాగా, 23 పురోగతిలో ఉన్నాయని, 9 నిధులు సమస్య వల్ల ప్రారంభం కాలేదని, 7 ఇంకనూ చేపట్టాల్సి ఉందని, 7 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు తెలిపారు. వీటిలో 47 జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో చేపట్టినట్లు తెలిపారు. టెండర్ దాఖలు కాని వివరాలు అందచేయాలని ఆదేశించారు. 6 చోట్ల కేంద్రాలు నిర్మించాల్సి ఉందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన భవనాలు నిర్మాణాలు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. బాగిర్తిపేట, చెన్నాపూర్, చిన్నకోడెపాక, రంగయ్యపల్లి నిర్మాణాల్లో జాప్యానికి కాంట్రాక్టరుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. బుద్దారం, చల్లగరిగలో శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణం పూర్తయిన భవనాలకు సంబంధిత మెడికల్ అధికారి నుండి ధృవీకరణలు తీసుకోవాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పర్యవేక్షణ శాఖలు, ఇప్పటి వరకు యంబి నమోదులు, చెల్లించిన బిల్లులు, పెండింగ్ బిల్లుల పై నివేదిక ఇవ్వాలని తెలిపారు. స్థల సమస్య ఉన్న వాటికి రెవిన్యూ అధికారుల సమావేశంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అట్టి సమావేశానికి హాజరు కావాలని వైద్యాధికారులకు సూచించారు. తాడిచర్ల, మహాముత్తారంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ నివాస గహాల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, టిజియండిసి డిఈ నాగిరెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలపై రైతులకు అవగాన

నవతెలంగాణ-మల్హర్ రావు

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలో వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆన్‌సాన్‌పల్లి, కొయ్యూర్, వళ్లెంకుంట గ్రామాల్లో రైతులు నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓలి మాట్లాడారు రైతులు నకిలీ కొని మోసపోవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలకు జిఈఏసి అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం సాగు చేయడం నేరమన్నారు.నిర్ణీత ఫార్మాట్‌లో ఉన్న బిల్లు (రసీదు) దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జీఎస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలన్నారు.కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, లూజుగా ఉన్న సంచులు,పగిలిన ప్యాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను,గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసి మోసపోవద్దని రైతులకు అవగాహనా కల్పించారు.

విత్తన డీలర్ల అవగాహన సదస్సు

మండలంలోని కొయ్యురు వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం మండలంలోని విత్తన,ఎరువుల డీలర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లుగా మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. వానకాల సీజన్ ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో మండలంలోని విత్తన దుకాణాలు నిర్వహిస్తున్న ప్రతి డీలరు జాగ్రత్తగా ఉండాలని, నాణ్యమైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కంటే ఎక్కువ రేట్లకు అమ్మిన, ప్రభుత్వం నిబంధనలు పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల విత్తన డీలర్లు పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలుపై రైతులు అవగాహన పెంచుకోవాలి

- వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర

నవతెలంగాణ-గోవిందరావుపేట



విత్తనాల కొనుగోలుపై రైతులు అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర అన్నారు. బుధవారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే.జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర ఏడిఏ ఎస్. శ్రీధర్ మాట్లాడారు. రైతులు నాణ్యమైన విత్తనాలు,వ్యవసాయ శాఖ జారీ చేసిన లైసెన్స్ గల డీలర్స్ వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎంఆర్‌పి ధరల కన్న ఎక్కువ డబ్బులు చెల్లించకూడదని ఎవరైనా ఎక్కువ ధరలకు అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతీ రైతు కొనుగోలు సమయంలో బిల్ తప్పనిసరిగా తీసుకొని బిల్‌తో పాటు ఖాళీ విత్తన పాకెట్ లేదా సంచులను పంటకాలం పూర్తి అయ్యేదాకా భద్రపరచుకోవాలని సూచించారు.

రైతులకు అవసరమైన జీలుగ, ఇతర విత్తనాలు జిల్లాలో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వమే రైతుల ప్రీమియం చెల్లించి అందరికి ఫసల్ బీమా యోజన వర్తింపజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్య దర్శి స్వాతి, రైతులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయం

భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



శ్రీ వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం అభినందనీయమని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ అన్నారు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ లోని సంకల్పం ప్రైమ్ పాఠశాలలో ది టెంపుల్ డాన్స్ ఫైన్ ఆర్ట్స్ ఇన్స్టిట్యూట్ సీనియర్ స్టూడెంట్ కుమారి కుందూరు అనిశ్రితరెడ్డి పర్యవేక్షణలో ఈనెల 27 28 తేదీలలో తర్ఫీదు పొందిన బాలికలకు ప్రథమ ద్వితీయ తతీయ ప్రత్యేక బహుమతుల పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ది టెంపుల్ డాన్స్ ఫైన్ ఆర్ట్స్ ఇన్స్టిట్యూట్ సీనియర్ స్టూడెంట్ కుమారి కుందూరు అనిశ్రితరెడ్డి శిక్షణలో భారతీయ నత్య శిక్షణ పొందినవారికి అభినందనలు తెలిపి వారు శాస్త్రీయ నత్య రీతులను అభినయించిన తీరు అమోఘమనీ కొనియాడారు. ఇలాంటి శిక్షణ తరగతులు సంకల్ప్ ప్రైమ్ స్కూల్ లో నేర్పించిన యాజమాన్యం ను శ్రీ వివేకానంద సేవా సమితి భూపాలపల్లి సంజీవరావు ఎంతో చొరవ తీసుకుని విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేయటము సంతోషకరమని అన్నారు. అనంతరం సంకల్ప్ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ యం యస్ మూర్తి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన మా పాఠశాలలో విలువలతో కూడిన విద్యాబోధన తో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు బౌద్ధిక రంగస్థల ఐచ్చిక క్రీడా శారీరక మానసిక ఆధ్యాత్మిక అంశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని లీడ్ పద్ధతిలో మా సంకల్ప్ ప్రైమ్ స్కూల్ లో టీచింగ్ విధానం ఉంటుందని సిబీయస్ఈ ఎడ్యుకేషన్ కన్నా ఎక్కువ మన్నిక కలిగిన పుస్తకాల ద్వారా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేసి భూపాలపల్లి లోచదువు సంస్కారం మానవీయ విలువలు తప్పకుండా నేర్పించగలమని శ్రీ సరస్వతీ శిశు మందిరాలలో ప్రవేశ పెట్టిన సదాచారము యోగాసనాలు తదితర అంశాలపై సంకల్ప్ ప్రైమ్ స్కూల్ లో నేర్పించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు కొలుగూరి సంజీవరావు భగవాన్ రెడ్డి మాజీ సైనికుడు రాజ్ కుమార్ బానోత్ గారు సంకల్ప్ ప్రైమ్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్స్ శివ నారాయణ గోవర్ధన్ రావు ప్రిన్సిపాల్ భవిత టీచర్స్ సునంద రాధిక సుదీప్తి మౌనిక రాజేందర్ సీనియర్ కూచిపూడి నత్య శిక్షకులు అనన్యరెడ్డి కుందూరు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



అన్నదాతలకు ఎవరైనా వ్యాపారులు కల్తీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని విత్తన, పురుగు మందుల, ఎరువుల వ్యాపారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన బ్లాక్ మార్కెట్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కల్తి విత్తనాల విక్రయంలో చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని విషయాని వ్యాపారం గుర్తుంచుకోవాలన్నారు. వ్యాపారులు నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఆర్కె శ్రీనివాసరాజ్ మాట్లాడుతూ కంపెనీ ద్వారా సరిగా పత్రాలు కలిగిన విత్తనాలనే రైతులకు విక్రయించాలని సూచించారు. రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని తెలిపారు. ఎస్ ఐ అభినవ్ మాట్లాడుతూ నకిలి విత్తనాల విషయంలో రైతుల అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులకు ఇబ్బంది ఉంటే డయల్ 100కు పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వ్యవసాయ అధికారులు, ఏం ప్రభావతి రామకష్ణ సతీష్ వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్ లు తదితరులు పాల్గొన్నారు

రేగొండ : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని రేగొండ ఎస్సై ఎస్ రవికుమార్ అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ అధికారి వాసుదేవ రెడ్డితో కలిసి మండల కేంద్రంలోని పలు పురుగు మందుల షాపులలోని స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను, లైసెన్సులను గోడౌన్ నిలువలను తనిఖీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మందుల షాపుల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలిపారు. రైతులకు వారు తీసుకునే విత్తనాలకు, మందులకు విధిగా రసీదులు అందించాలని సూచించారు. విత్తనాలు, పురుగు మందుల వివరాలను స్టాకు నిల్వలను స్టాక్ బోర్డులపై ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసే రైతుల ఆధార్ నమోదు తో వేలిముద్ర ద్వారా ఈపాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు అమ్మాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు విత్తన లాట్ నెంబర్తో రాసిన రైతు సంతకంతో బిల్లులు ఇవ్వాలని సూచించారు. షాప్ యజమానులు ఇచ్చే రసీదులను రైతులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మల్హర్ రావు : ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్, ఏవో అత్తె సుధాకర్ లు హెచ్చరించారు. బుధవారం మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి, కొయ్యూరు ఎస్సై లు విస్తతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడారు వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కావలసిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందించాలని , ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి క్రయవిక్రయాలు జరపాలని దుకాణ నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ మార్కెట్లోకి విత్తనాలను తరలించి అధిక ధరలకు అమ్మితే దుకాణం యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. తనిఖీల్లో పోలీసు , వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర స్కాలర్ షిప్‌కు తాడిచెర్ల విద్యార్థి ఎంపిక

అభినందించిన పలువురు

నవతెలంగాణ- మల్హర్ రావు.



కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులను జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తోంది.ఈ క్రమంలో నేషనల్ మిన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ స్కిం (ఎన్ఎంఎంఎస్) కోసం గత డిసెంబర్ నెలలో నిర్వహించిన పరీక్షల్లో మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన మేనం ప్రణవి తను సత్తా చాటి కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్ షిప్ కు అర్హత సాదించింది.ఇందుకు ఆమెను తాడిచెర్ల హైస్కూల్ హెడ్ మాస్టర్ మల్కా భాస్కర్ రావుతోపాటు పలువురు అభినందించారు.ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ మాట్లాడారు ప్రణవి తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నట్లుగా తెలిపారు.గత డిసెంబర్ నెలలో జరిగిన ఈ పోటీ పరీక్షలో భూపాలపల్లి జిల్లా నుంచి 25 మంది విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లుగా,అందులో భాగంగానే ప్రణవి ఎంపికైయిందన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలపాటు స్కాలర్ షిప్ వస్తుందన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లా గోగుండా అడవుల్లో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.. ఇప్పటికీ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్‌జీ), నక్సలైట్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. మావోయిస్టులు సమావేశం అవుతున్నారని వివరాలు అందడంతో..అధికారులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య ఈ కాల్పులు చోటు చేసుకుంది. ఇందులో భారీగా ప్రాణనష్టం జరిగిందని సమాచారం. ఈ ఎన్‌కౌంటర్‌ని జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ధృవీకరించారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. వీరి వల్ల ప్రభుత్వ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్న ఉద్దేశంతో.. డీఆర్‌జీతో కలిసి పారామిలటరీ బలగాలు సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ రాష్ట్రంలో తరచుగా ఎన్‌కౌంటర్స్ సంభవిస్తున్నాయి. గత శనివారమే (మే 26) రెండు చోట్ల ఎదురుకాల్పులు జరగ్గా.. ముగ్గురు మావోయిస్టులు మతి చెందారు. సుక్మా జిల్లా బెల్‌పొచ్చా, జిన్‌టాంగ్, ఉసకవాయ అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా.. ఉదయం 6 గంటల సమయంలో వారిని గమనించిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దాదాపు రెండు గంటల పాటు ఈ ఎన్‌కౌంటర్ కొనసాగింది. అంతకుముందు మే 26న భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఆ ఎదురుకాల్పులు జరగ్గా.. మొత్తం ఏడుగురు నక్సలైట్లు మతిచెందారు. మరో 12 మంది నక్సలైట్లు తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో అధికారులు భారీగా ఆయుధాల్ని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోబంద్‌కు పిలుపు నిచ్చారు. కొన్ని రహదారుల్లో భారీ వక్షాలను నరికి అడ్డంగా పడేశారు. నాలుగు విద్యుత్తు స్తంభాలను సైతం ధ్వంసం చేయడం జరిగింది..



ఎరువుల దుకాణాలపై పోలీసు తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ రాజేష్ రావు ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలపై రికార్డులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న మందులను రైతులకు అమ్మాలని ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు పురుగు మందులు అమ్మకూడదనే ఈ సందర్భంగా డీలర్ను హెచ్చరించారు. ఆల్ అమ్మితే చట్టపరిచేసుకుంటాను హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై పవన్ కుమార్ ఎస్సై-2 చక్రపాణి పోలీసులు ఉన్నారు.

నేడు వాహనాలకు ఎక్సైజ్ శాఖ వేలం

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం డివిజన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుకున్న ఆరు ద్విచక్ర వాహనాలను గురువారం వేలం వెయ్యనున్నట్లు ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు గురువారం ఉదయం 9 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో పేరునమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.జిల్లా ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తామని ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు.

విలేకరి ముసుగులో మోసాలు

నవతెలంగాణ-మంగపేట



బిక్షంపేట గ్రామానికి చెందిన ఈసంపల్లి సురేందర్ అనే వ్యక్తి విలేఖరి ముసుగులో ఉంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడని బిక్షంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటూరి నాగయ్య ఆరోపించారు. బుధవారం బిక్షంపేట గ్రామంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నాగయ్య మాట్లాడుతూ సురేందర్ అనే వ్యక్తి గ్రామంలో జరుగుతున్న ఓ పంచాయతీలో తలదూర్చి పంచాయతీ పెద్దలను దుర్భాషలాడడమే కాక విలేకరిని అంటూ బెదిరింపులకు పాల్పడి పగిడిపల్లి వెంకటేశ్వర్లు పై తప్పుడు ప్రచారాలను చేశాడని అన్నారు. గ్రామంలోని ఓ బాలుడిని శాశ్వత వికలాంగుడిగా చేయడమే కాకుండా సొంత బంధువులను ఆర్థికంగా మోసం చేసిన ఘనుడు సురేందర్ అని మండి మండిపడ్డారు. విలేఖరి ముసుగి కప్పుకొని మోసాలకు పాల్పడుతూ జర్నలిజానికి మచ్చ తెస్తున్న ఈసంపల్లి సురేందర్‌పై చర్యలు తీసుకోవాలని నాగయ్య డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో కారుపోతుల నరసయ్య గౌడ్, ఎడ్ల సురేష్, గుగ్గిళ్ళ సురేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, మల్యాల నరేష్, బిలపాటి నరేష్, బురుగుల సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.